




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ









| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 76 | ది. 23-6-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 76 | Date : 23-6-2026 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## మానవీయ కోణంలో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం

### ఆర్టీజీఎస్ పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి,జూన్ 22 (వార్తాప్రభ) :** పీజీఆర్ఎస్ సహా ప్రజల నుంచి వచ్చే అర్జీలను మానవీయ కోణంలో పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉద్యోగులు, అధికారులు సాఫ్ట్ స్కిల్స్ అలవరచుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పని తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ము-ఖ్యమంత్రి మాట్లాడుతూ... "ఉద్యోగులు వినూత్నంగా ఆలోచనలు చేసేలా ప్రోత్సహిస్తాం. పనితీరు ఆధారంగా బాధ్యతలు అప్పగిస్తాం. అర్జీదారుల స్థానంలో ఉండి ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలి. సమస్య పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగుల వద్దకు వచ్చే పౌరులతో సౌమ్యంగా వ్యవహరించాలి. దీని ద్వారా పాలనపై ప్రజల్లో మంచి భావన కలుగుతుంది. మానవ వనరులను సద్వినియోగం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు ఉద్యోగులు పాలనా పరంగా సామర్థ్యాలను పెంచుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా పని విధానం మార్చుకోవాలి. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తేనే వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోగలుగుతాం. మంత్రులు, అధికారులు, ఉద్యోగులు క్షేత్ర స్థాయి పర్యటనలకు ప్రాధాన్యమివ్వాలి. ఏపీకి బలమైన మానవ వనరుల వ్యవస్థ అవసరం. పాలనలో సంస్కరణలపై ఉద్యోగులకు, అధికారులకు శిక్షణ ఇప్పించాం. పాత రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి పెద్ద టాస్క్ గా ఉండేది. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక సులభంగా వాటిని క్లియర్ చేయగలిగే పరిస్థితి ఉంది. వినూత్నంగా ఆలోచన చేయకపోతే వ్యవస్థలు నిర్వీర్యం అవుతాయి."అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

**పాత కేసుల ట్రేసింగ్..** "రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయి. ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. వివిధ సంఘటనలకు కులం, మతం అనే రంగు పులుముతున్నారు. వాటిని వివాదాస్పద అంశాలుగా మార్చేస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తూ ఉద్యోగులను, అధికారులను బద్నాం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి విషయాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలి. తప్పుడు ప్రచారాలను, విద్వేషాలు పెంచే ఘటనల్ని కంట్రోల్ చేసేలా ఉద్యోగులు, అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలి. ఇటీవల కాలంలో మానసిక సమస్యల కారణంగా కూడా కొంత మంది నేరాలకు పాల్పడుతున్నారు. డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడి తప్పు దారి పడుతున్నారు. పాత కేసులను పరిష్కరిస్తున్నాం. 2019లో జరిగిన కొన్ని నేరాలను ఇప్పుడు ట్రేస్ చేసి పట్టుకుంటున్నారు. శిక్షలు కూడా పడుతున్నాయి. ఇలాంటివి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. తప్పు చేసిన వాడు ఎప్పుడూ తప్పించుకోలేడు. వాహనాల నెంబర్ ప్లేట్ల విషయంలో నిబంధనలను పక్కాగా పాటించాలి. ప్రమాణాల ప్రకారం నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలి. డిసెంబర్ నెలలో క్వాంటం కంప్యూటర్ లాంఛ్ చేయాల్సి ఉంది. ఈలోగా క్వాంటం పార్కు, సెమీ కండక్టర్ల పార్క్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల సంరక్షణ, నదీ జలాలను కాలుష్యం నుంచి కాపాడడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

## 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యం

- జీరో పావర్టీ, వాటర్ సెక్యూరిటీ, డీప్ టెక్ మిషన్లపై తొలుత దృష్టి
- పది సూత్రాల అమలుకు రాష్ట్రస్థాయి కమిటీ, వర్కింగ్ గ్రూపుల ఏర్పాటు



**అమరావతి,జూన్ 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించిన 'స్వర్ణాంధ్ర 2047 విజన్' అమలులో ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా నిర్దేశించిన పది సూత్రాలను సమర్థంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రణాళికా విభాగం, కేఆర్ఈఏ యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ రీసెర్చ్ (ఐఎఫ్ఎంఆర్) మధ్య సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రణాళికా విభాగం ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఐఎఫ్ఎంఆర్ ప్రతినిధి కపిల్ విశ్వనాధన్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో 15 శాతం వృద్ధిరేటును సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. 2014-19 మధ్య కాలంలో 13.5 శాతం సగటు వార్షిక వృద్ధి రేటును (సీఏజీఆర్) సాధించామని, అయితే గత ఐదేళ్లలో వివిధ కారణాల వల్ల అది 11 శాతానికి పరిమితమైందని విశ్లేషించారు. ఇప్పుడు నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్డీపీ), వృద్ధిరేటు సాధనలో పది సూత్రాల మిషన్ సెల్స్‌ను ఏర్పాటు చేసి, వాటి పర్యవేక్షణ బాధ్యతలను ఐఎఫ్ఎంఆర్ చూస్తుంది. తొలిదశలో జీరో పావర్టీ (పేదరిక నిర్మూలన), వాటర్ సెక్యూరిటీ (జల భద్రత), డీప్ టెక్నాలజీ మిషన్లపై ఐఎఫ్ఎంఆర్ ప్రభుత్వంతో కలిసి పనిచేయనుంది. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, విధానపరమైన సూచనలు అందించ డంతో పాటు, వినూత్న పద్ధతులను సిఫారసు చేస్తుంది. ఈ పది సూత్రాల అమలును పర్యవేక్షించేందుకు ప్రభుత్వం రాష్ట్రస్థాయి కమిటీతో పాటు, మిషన్ వర్కింగ్ గ్రూపులను కూడా ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలోని అన్ని రంగాల అభివృద్ధికి డీప్ టెక్‌ను అనుసంధానం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఏఐ స్కిల్లింగ్, డ్రోన్ మ్యాపింగ్, ఆటోమొబైల్, మెటల్స్, స్టీల్, సెమీ కండక్టర్స్, రక్షణ రంగాల్లో కీలక ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తున్నాయని గుర్తుచేశారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీలను సైతం రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, కేఆర్ఈఏ, ఐఎఫ్ఎంఆర్ ప్రతినిధులు, ప్రణాళికా విభాగం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్... ఇవే మా విజయ రహస్యాలు!

- 2028 నాటికి అమరావతిలో ప్రభుత్వ భవనాలన్నీ సిద్ధం చేస్తాం
- ఏపీకి అమరావతి ఎకనామిక్ పవర్‌హౌస్‌గా మారాలన్నదే మా లక్ష్యం
- ఐటీ, ఏఐ, క్వాంటం...అంతా చంద్రబాబే... నాడ్యూటీ ఎగ్జిక్యూషన్ మాత్రమే
- మేం ప్రాంతీయ పార్టీయే అయినా జాతీయ భావంతోనే పనిచేస్తాం
- 2047 నాటికి ఏ2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చడమే బాబు విజన్
- రిపబ్లిక్ టీవీ కాంక్లేవ్ లో మంత్రి నారా లోకేష్ మనోగతం




**న్యూఢిల్లీ,జూన్ 22 (వార్తాప్రభ) :** పారిశ్రామికవేత్తలు ఏపీవైపు మొగ్గుచూపడానికి మూడు "ఎస్" లు ప్రధాన కారణం. స్పీడ్ (వేగం), స్టెబిలిటీ (స్థిరత్వం), సర్వీస్ (సేవ)...ఈ మూడే మా విజయ రహస్యాలు, దేశచరిత్రలోనే అతిపెద్ద ఎఫ్ డీఐ గూగుల్ డేటా సెంటర్ కేవలం 13నెలల్లో పనులు ప్రారంభించింది, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ 17నెలల్లో, స్వదేశీ ఫైటర్ జెట్స్ తయారీ ప్రాజెక్టు ఏఎంసీఏ 37రోజుల్లో పనులు ప్రారంభించాయి, ఆ వేగమే ఆంధ్రప్రదేశ్ ను దేశంలో ప్రత్యేకంగా నిలబెడుతుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలో రిపబ్లిక్ టీవీ నిర్వహించిన కాంక్లేవ్ కు అతిధిగా హాజరైన మంత్రి నారా లోకేష్ రిపబ్లిక్ టీవీ చీఫ్ ఎడిటర్ ఆర్నబ్ గోస్వామి అడిగిన ప్రశ్నలకు సూటిగా, స్పష్టంగా సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే స్పష్టమైన విజన్ మా ముఖ్యమంత్రికి ఉంది. ఆయనకి ఎప్పుడూ పనులు వేగంగా జరిగిపోవాలి. అలాంటి బాస్ ఉన్నప్పుడు, ఆయన వేగాన్ని అందుకోవడం చాలా కష్టమేనని అన్నారు. నా ఏకైక లక్ష్యం ఉద్యోగాల సృష్టి. ఇదే నన్ను పగలు, రాత్రి నిద్రపోనివ్వకుండా మరింత కష్టపడేలా చేస్తోందని చెప్పారు. కాంక్లేవ్ సందర్భంగా మంత్రి లోకేష్ అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి సహకరించండి

- భవ్య స్కీం ఫేజ్ -- 1 లో రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలి
- ఏరో -- డిఫెన్స్ కారిడార్, రెండు మెగా లెదర్ పార్కులను మంజూరు చేయండి
- హైదరాబాద్ లో 'నేషనల్ డిజైన్ సెంటర్' ఏర్పాటుకు చొరవ చూపండి
- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తో మంత్రి శ్రీధర్ బాబు భేటీ



**న్యూఢిల్లీ,జూన్ 22 (వార్తాప్రభ) :** రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి, 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేలా... వికసిత్ భారత్‌ఏ 2047 లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించేలా తెలంగాణ ఇండస్ట్రియల్ 'ఏకో సిస్టం'ను అభివృద్ధి చేస్తున్నామని, అందుకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా... రాష్ట్ర పారిశ్రామిక రంగానికి సంబంధించిన పలు అంశాలపై పీయూష్ గోయల్ కు వినతి పత్రం అందజేశారు. "జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలో రూ. 8,500 కోట్ల పెట్టుబడితో గ్లోబల్ ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు హ్యుందాయ్ గ్రూప్ ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో అక్కడ లాజిస్టిక్ హబ్ అభివృద్ధికి కేంద్రం చొరవ చూపాలి" అని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. "భవ్య పథకం పేజ్ -1లో భాగంగా రాష్ట్రంలో 15 నుంచి 20 ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే డీపీఆర్‌లను సిద్ధం చేస్తోంది. వీటికి జూన్ -- జూలై 2026 దరఖాస్తు విండోలోనే అనుమతి ఇస్తే రాష్ట్రంలో తయారీ రంగం మరింత బలోపేతం అవుతుంది" అని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రానికి 'ఏరో -- డిఫెన్స్ కారిడార్'ను మంజూరు చేయాల్సిన అవసరాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా వివరించారు. హైదరాబాద్‌లో 'నేషనల్ డిజైన్ సెంటర్'ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు కేంద్రం చొరవ చూపాలన్నారు. మెగా లెదర్, ఫుట్‌వేర్ అండ్ యాక్సెసరీస్ క్లస్టర్ డెవలప్‌మెంట్ (ఎంఎల్ఎఫ్ ఏసీడీ) పథకం కింద రెండు మెగా లెదర్ పార్కులను కేటాయించాలని కోరారు. మెదక్ జిల్లా మనోహరాబాద్‌లో రూ. 2,050 కోట్లతో నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (ఎన్ హెచ్ఎల్ఎంఎల్) భాగస్వామ్యంతో చేపట్టిన మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా కోహెడలో ఏర్పాటు చేస్తున్న ఇర్రేడియేషన్ ఫెసిలిటీకి 'ట్రేడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ ఎక్స్‌పోర్ట్స్' పథకం కింద నిధులను కేటాయించాలన్నారు. పామ్ ఆయిల్ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, క్రూడ్ పామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారం (ఆర్ఎఫ్ సీఎల్)పై ప్రత్యేక దృష్టి సారించాలని, అక్కడ ఉత్పత్తి అయ్యే మొత్తం యూరియాను తెలంగాణకే కేటాయించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామ స్వరాజ్యానికి సహకార వ్యవస్థే వెన్నెముక - కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం



**మచిలీపట్నం,జూన్ 22 (వార్తాప్రభ) :** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి సహకార రంగం వెన్నెముకగా నిలుస్తోందని కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (కేడీసీసీబీ) చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. చల్లపల్లి పీఏసీఎస్‌లో రూ.23.75 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డ్ లోన్ కౌంటర్, కార్యాలయ విస్తరణ పనులను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల అభ్యున్నతే కేడీసీసీ బ్యాంకు ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు, మహిళా స్వయం సహాయక సంఘాలు, సహకార సంఘాలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు బ్యాంకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా రైతు నేస్తం, స్వయం సహాయక సంఘాలకు కలిపి రూ.1.27 కోట్లకు పైగా రుణాలను ఈ సందర్భంగా అందజేశారు. రైతులకు డివిడెండ్లను పంపిణీ చేసి సహకార వ్యవస్థపై వారి నమ్మకాన్ని మరింత బలోపేతం చేశారు. యూరియా పంపిణీ, పంట రుణాలు, గోల్డ్ లోన్లు, రైతు సేవల విషయంలో సహకార సంఘాలు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు. వచ్చే ఐదేళ్లు సినిమా చూపిస్తా: కేటీఆర్

- ప్రత్యర్థులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన కేటీఆర్
- మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టేది లేదని స్పష్టీకరణ
- సప్తసముద్రాలు దాటినా వెతికి పట్టుకొస్తానని శపథం
- వచ్చే ఐదేళ్లు చిట్టి నాయుడుకి, ఆయన బృందానికి సినిమా చూపిస్తానన్న కేటీఆర్
- వర్ధన్నపేట కార్యకర్తల సమావేశంలో కేటీఆర్



**వర్ధన్ పేట,జూన్ 22 (వార్తాప్రభ) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన రాజకీయ ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను తన తండ్రి కేసీఆర్ అంత మంచివాడిని కాదని, తమ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "వచ్చే ఐదేళ్లు ఏదీ మర్చిపోము. మనల్ని ఇబ్బంది పెట్టినోడిని, మనపై కేసులు పెట్టినోడిని మర్చిపోం. అదే సమయంలో మనతో నిలబడిన వాళ్లను కూడా మర్చిపోం. నేను కేసీఆర్ సారంత మంచోడినైతే కాదు. వచ్చే ఐదేళ్లు చిట్టినాయుడుకు, ఆయన బృందానికి సినిమా చూపెట్టే బాధ్యత నాది. పక్కా విడిచిపెట్టను" అని అన్నారు. కార్యకర్తలను వేధించిన వారు ఎక్కడున్నా వదలబోమని కేటీఆర్ హెచ్చరించారు. "రిటైరైనా, పారిపోయినా, సప్తసముద్రాల అవతల దాక్కున్నా.. మా కార్యకర్తలను సతాయించిన ఒక్కొక్కడినీ వెతికి తెచ్చి మీ ముందట నిలబెట్టే బాధ్యత నాది. వదిలిపెట్టే సమస్యే లేదు. ఇది ఊరికే చెప్పడం లేదు, గుర్తు పెట్టుకోండి" అని ఆయన వ్యాఖ్యానించారు.

## సీఎం ప్రశంసలు అందుకున్న పల్నాడు కలెక్టర్ కృతికా శుక్లా



**పల్నాడు జిల్లా,జూన్ 22 (వార్తాప్రభ) :** పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి అరుదైన ప్రశంసలు లభించాయి. పల్నాడు జిల్లా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో రెండో స్థానంలో నిలవడంపై సీఎం బహిరంగ వేదికపై కలెక్టర్‌తో పాటు జిల్లా అధికార యంత్రాంగాన్ని అభినందించారు. పల్నాడు జిల్లా పర్యటనలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించిన సీఎం చంద్రబాబు నాయుడు, జిల్లా సాధించిన ప్రగతిని ప్రస్తావిస్తూ అధికార యంత్రాంగం పనితీరును కొనియాడారు. "పల్నాడు జిల్లా కలెక్టర్ ని , జిల్లా అధికార యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. మీరు కూడా గట్టిగా అభినందించండి" అంటూ సీఎం పిలుపునివ్వడంతో సభా ప్రాంగణం చప్పట్లు, హర్షధ్వానాలతో మారుమోగిపోయింది. జిల్లా అభివృద్ధిలో రాజకీయ నాయకత్వం, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం మధ్య సమన్వయం కీలక పాత్ర పోషించిందని సీఎం పేర్కొన్నారు. "నాకు ఒక పక్క రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉంటే.. మరోపక్క నా నమ్మకమైన టీమ్ అయిన అధికార యంత్రాంగం నిలబడింది. ఈ ఇరువర్గాల సమష్టి కృషి వల్లే పల్నాడు రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచింది" అని అన్నారు. కలెక్టర్ కృతికా శుక్లా నాయకత్వంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, రెవెన్యూ సేవలు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాల్లో జిల్లా విశేష ఫలితాలు సాధించిందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సమక్షంలో బహిరంగ సభ వేదికపై కలెక్టర్‌కు లభించిన ఈ ప్రశంసలు జిల్లా అధికార యంత్రాంగంలో మరింత ఉత్సాహాన్ని నింపాయని అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లా అభివృద్ధికి ఇదే స్ఫూర్తితో మరింత కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## నేడు పద్మ పురస్కారాలు అందుకోనున్న ప్రముఖ నటులు

### రాజేంద్రప్రసాద్, మురళీమోహన్





- 7లో

## అర్హులైన ప్రతిఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాలి - కొల్లూరు చంద్రకాంత్

### రేమల్లెలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన టీడీపీ నాయకులు






**హనుమాన్ జంక్షన్,జూన్ 22 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం, రేమల్లె గ్రామంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లూరు చంద్రకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ జజ్జివరపు కిరణ్, టీడీపీ క్లస్టర్ నెంబర్--7 ఇంచార్జి కలపాల కుమార్, యూనిట్ కన్వీనర్ గుడివాడ విజయానందు, గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి ఈడే నారాయణ, గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లూరు చంద్రకాంత్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేసి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## "మహతి కవి విభూషణ" బిరుదు పురస్కారం అందుకున్న సత్యం మాస్టరు



**పెనుగంచిప్రోలు,జూన్ 22 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు కు చెందిన ఉపాధ్యాయ రచయిత ముక్కా సత్యనారాయణను మరో బిరుదు పురస్కారం వరించింది. ఆదివారం రవీంద్రభారతిలో మహతి సాహితీ కవి సంగమం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సహకారంతో జరిగిన కార్యక్రమంలో ఆయనను పలువురు అతిథులు బిరుదు పురస్కారంతో సత్కరించారు. వివిధ సమూహాలలో పన్నెండు వేల పైగా రచనలు చేసిన సత్యనారాయణ ఇటీవల శివరూపం నా తత్వం అనే పుస్తకాన్ని రచించి ఆవిష్కరించటం జరిగింది. స్థానిక స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సత్యనారాయణ తొమ్మిది మందికి బిరుదు పురస్కారాలు మరో డెబ్బై మందికి సన్మానాలు తన చేతి మీదుగా చేయటం గర్వంగా ఉందని తెలిపారు. ఈ రెండు వారాలలో శ్రామిక మిత్ర, సంగీత సేవా సోయగం, బాలికా విద్యా మిత్ర బిరుదులతో వివిధ సంస్థలు ప్రశంసా పత్రాలు పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను రచయితలు అడిగొప్పుల సదయ్య ,నరసింహ శర్మ, న్యాయవాది డీఎస్వి మహాలక్ష్మి, విజయలక్ష్మి మధుసూదన శర్మ, పాండు రంగ విఠల్, యు వి రత్నం, ధనాశి ఉషారాణి ఉపాధ్యాయులు నక్కా బాబురావు, వేగినేటి వెంకటరమణ , గ్రామ పెద్దలు చింతల సీతారామయ్య, కర్ల వెంకటనారాయణ, ఇంజం కేశవరావు, నూతలపాటి చెన్నకేశవరావు, గజ్జి కృష్ణమూర్తి తదితరులు అభినందించారు.

## తిరువూరులో రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలి



**తిరువూరు,జూన్ 22 (వార్తాప్రభ) :** డివిజన్ కేంద్రమైన తిరువూరులో రవాణా శాఖ కార్యాలయం (ఆర్టీవో ఆఫీస్) ఏర్పాటు చేయాలని శ్రీ వసుధ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ దుబ్బాకు ఆనందరావు ఆర్డీవో ఏ కుమార్ ను కోరారు. సోమవారం తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఆయన ఈ మేరకు ఆర్డీవో ను కలిసి తిరువూరు నియోజకవర్గంలోని 4 మండలాల వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. తిరువూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి 4 సంవత్సరాలు కావస్తున్న ఇక్కడి ప్రజల అవసరాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేయలేదని ఆనందరావు తెలిపారు. ప్రధానంగా రవాణా శాఖ అధికారి కార్యాలయం ఏర్పాటు చేయకపోవడం వల్ల 100 కిలోమీటర్ల దూరంలోని విజయవాడ వెళ్ళవలసి వస్తుందని తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్సుల జారీ, పర్మిట్లు, వెహికల్ ట్రాన్స్ఫర్ తదితర అవసరాలకు దూరాభారం అవుతుండుటచే రైతులు, ఆటోలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాల డ్రైవర్లు, యజమానులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆర్డీవోకు వివరించారు. ప్రజల ఇబ్బందులను గమనించి తిరువూరులో రవాణా శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోగలరని కోరారు.

## బుత్ 214వ సర్ కార్యక్రమం పాల్గొన్న చిన గొల్లపాలెం జనసైనికులు....



**కృత్తివెన్ను,జూన్ 22 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం, కృత్తివెన్ను మండలం చిన గొల్లపాలెం గ్రామంలో ఓటర్ జాబితా సర్ కార్యక్రమం జరుగుతుంది. 214వ బూత్ లో ఓటర్లకు ఏన్యూమరేషన్ ఫారం( ఈ ఎఫ్ ) ను బీఎల్ఓ కొప్పినిడి విజయలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కృత్తివెన్ను మండల కార్యదర్శి తెలగంశెట్టి ఏడుకొండలు తెలగంశెట్టి సాయికుమార్ , జనసేన వీర మహిళలు పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించారు.

## తండ్రి ఆరోగ్యం ఇంటిల్లిపాదికి శ్రీరామరక్ష - డా. మురళీ కృష్ణ

### ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన





**హైదరాబాద్,జూన్ 22 (వార్తాప్రభ) :** తండ్రి ఆరోగ్యం ఇంటిల్లిపాదికి శ్రీ రామ రక్ష.....అలాగే ఆరోగ్యవంత జీవితం ద్వారానే ఆ కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుంది అని ప్రముఖ వైద్యులు డా. మురళీ కృష్ణ అన్నారు. ఫాదర్స్ డే సందర్భంగా హైదరాబాద్ నిజాంపేట్ రాజీవ్ గాంధీ నగర్ లోని క్రిష్ మెడ్ స్పెషాలిటీ క్లినిక్స్ లో ఉచిత వైద్య శిబిరం జరిగింది. డా, మురళీ కృష్ణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ తరచూ వైద్య పరీక్షల ద్వారానే ఆరోగ్యపరమైన, శారీరక లోపాలను గుర్తించి సరిచేసుకోగలరని అన్నారు. తమ బిడ్డల ప్రతి అడుగులోనూ వెన్నంటి నడిచే ఆదర్శం తండ్రులని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ ప్రేమకు అమ్మ ప్రతిరూపం అయితే....బాధ్యత కు నాన్న నిలుఎత్తు నిదర్శనమని అన్నారు. పిల్లల చిరునవ్వు కోసం తన జీవితాన్ని త్యాగం చేసేది నాన్న అని అన్నారు. ఈ వైద్య శిబిరం లో కంప్లీట్ బ్లడ్ కౌంట్, రాండమ్ బ్లడ్ షుగర్, HBA1C, లివర్ ఫంక్షన్ తదితర పరీక్షలు జరిగాయి. ముందుగా ఫాదర్స్ డే కేక్ కటింగ్ జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ మురళీ కృష్ణ సతీమణి డా. శ్వేత పద్మ, తల్లితండ్రులు శ్రీమతి అరుణ కుమారి - ఎస్ సాంబశివరావు, నిమ్మరాజు కుమారుడు శ్రీవత్సవ కుమార్, ఆయా కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## వీరవల్లి జడ్పీహెచ్ స్కూల్ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం





**హనుమాన్ జంక్షన్,జూన్ 22 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు బాపులపాడు మండలం వీరవల్లి జడ్పీ హైస్కూల్ నందు యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇంఛార్జి అధికారి కొల్లూరి సంపత్ కుమార్ , గుండపనేని ఉమా వరప్రసాద్, ప్రధానోపాధ్యాయరాలు నిర్మల, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, పీడీ రామారావు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని యోగాసనాలు వేయడం తో పాటు ధ్యానం చేశారు. గ్రామ ఇంఛార్జి అధికారి కొల్లూరి సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి దినం యోగాసనాలు వేయడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి అవగాహన కల్పించారు. యోగా, ధ్యానం చేయడం ద్వారా మానసిక ఒత్తిడి లేకుండా సంపూర్ణమైన ఆరోగ్యంగా జీవిస్తారని పలువురు ప్రముఖులు వ్యాఖ్యానించారు.

## రైతు బజార్లో దళారులను తొలగించాలని మాకిరెడ్డి ఆమరణ దీక్ష



**కాకినాడ, జూన్ 22 (వార్తాప్రభ) :** కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న రైతు బజార్లో దళారులు పాగా వేసి వినియోగదారులను దోచుకుంటున్నారని అందువల్ల అక్కడ నిజమైన రైతులను గుర్తించి దళారులను తొలగించాలని డిమాండ్ చేస్తూ 93 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు సోమవారం ఆమరణ దీక్ష చేపట్టారు. గత కొంతకాలంగా దళారులను అరికట్టాలని రైతు బజార్ ఎస్టేట్ అధికారి, జిల్లా అధికారులను కలిసి ఎన్నోసార్లు వినతి పత్రాల ద్వారా విన్నవించానని భాస్కర్ చెప్పారు. అయినా కాలయాపన చేయడం, దళారుల దందా పెరగడంతో విసుగు చెంది ఆమరణ నిరాహార దీక్షకు తాను పూనుకున్నట్లు మాకిరెడ్డి చెప్పారు. దీక్షకు ముందుగా మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో 1999లో తొలిసారిగా ఈ రైతు బజార్ అప్పటి సీఎం చంద్రబాబు ఆలోచనతో ప్రారంభమైందని ఈ బజారులో కాలువలు ఆక్రమించుకొని వ్యాపారం చేసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. తక్షణమే 80 అడుగుల రోడ్డు నగరపాలక ప్రణాళిక విభాగంలో ఉందని దాన్ని ఏర్పాటు చేసి నిజమైన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భాస్కర్ దీక్షకు పలువురు బీసీ నాయకులు, వివిధ వ్యాపార వర్గాలకు చెందిన నేతలు అధిక సంఖ్యలో హాజరై మద్దతు ప్రకటించారు.

## గండి వాగు వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు,జూన్ 22 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న గండి వాగు వంతెన నిర్మాణ పనులను రైతుల వినతి మేరకు శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధికారి ఎస్ఈ రమణరావు, ఏఈ శ్రీనివాస్ మరియు స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ.. గండి వాగు వంతెన నిర్మాణ పనులు గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉండటం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గతంలో రైతులు వ్యక్తం చేసిన అభ్యంతరాలు, సమస్యలను పూర్తిగా పరిశీలించి వాటికి శాశ్వత పరిష్కారం చూపుతూ పనులను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. రైతుల అవసరాలను తీర్చడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చొరవతో గండి వాగు వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తై రైతుల రాకపోకలకు, వ్యవసాయ అవసరాలకు ఎంతో ఉపయుక్తంగా మారనున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసి చైర్మన్ వేగినేటి గోపాలకృష్ణ, జిల్లేపల్లి సుధీర్ బాబు, మాజీ జెడ్ పి టీ సి గజ్జి కృష్ణమూర్తి, నీటిసంఘం అధ్యక్షులు నూతలపాటి కృష్ణ, యనమదల నరసింహారావు, గ్రామ టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమోఘం ... ప్రణతి నాట్యం..





**ఘంటసాల/అవనిగడ్డ,జూన్ 22 (వార్తాప్రభ) :** పది సంవత్సరాల వయస్సు గల ఖమ్మం జిల్లా సత్తెనపల్లికి చెందిన చిన్నారి కోలవెన్ను ప్రణతి చేసిన నాట్య ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. గాయక ఘంటసాల వారు ఘంటసాలలో చేసిన గానకచేరి 60 సంవత్సరముల కార్యక్రమంలో భాగంగా, సోమవారం ఈ నృత్య ప్రదర్శనను నిర్వహించారు. ఘంటసాల కళాసమితి ఆధ్వర్యంలో ఘంటసాలలోని శ్రీ జలదీశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. "బొమ్మ బొమ్మ తా.. తయ్య తయ్యనకు ధినాక్కు నకు దిన్ భజన్ కరే" అంటూ గణపతిని ప్రార్థిస్తూ సాగే భజన పాటకు ప్రణతి చేసిన నృత్యం ఆకట్టుకుంది. సంగీతం నాట్యం ప్రధాన నిలయంగా ఉన్న, ఆ శ్రీహరిని హృద్యంగా స్తుతిస్తూ "కొలువైయున్నాడే దేవదేవుడు" అంటూ హావ భావాలతో సాగిన నృత్యం అలరించింది. ఆదిపరాశక్తిని వర్ణిస్తూ, "అఖిలాండేశ్వరి చాముండేశ్వరి పాలయమాం గౌరీ" అంటూ అద్భుతంగా తన నృత్య భంగిమలతో ఆకట్టుకుంది. అందరూ ఒక్కటేననే , సృష్టిలోని సమానత్వాన్ని తెలియపరుస్తూ అందరిలోనూ అంతరాత్మగా ఉండేది ఒకే ఒక పరబ్రహ్మం అని అన్నమాచార్యులు రచించిన "బ్రహ్మమొక్కటే పర బ్రహ్మమొక్కటే".....,అనే కీర్తనకు ప్రణతి చేసిన నృత్యం ఆహుతుల అభినందనలు అందుకుంది నృత్య ప్రదర్శన అనంతరం ఘంటసాల కళా సమితి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, చిన్నారి ప్రణతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళా సమితి అధ్యక్ష కార్యదర్శులు ఘంటసాల కృష్ణమోహన్, పోతన వెంకటేశ్వరరావు, పామర్రు లోని ఘంటసాల కళా పీఠం వ్యవస్థాపకులు కాటూరు వెంకట మురళీకృష్ణ, ప్రణతి తల్లిదండ్రులు విజయ్ కుమార్ , బాల భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## వేల్పుల దాసు మాస్టారు చిత్రపటానికి ఘన నివాళులు



**పెనుగంచిప్రోలు,జూన్ 22 (వార్తాప్రభ) :** ఇటీవల స్వర్గస్తులైన వేల్పుల దాసు మాస్టారు కి వారి స్వగృహంలో ఆదివారం నాడు పలువురు ప్రముఖులు ఘన నివాళులు అర్పించారు. దాసు మాస్టారు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.?ఈ సందర్భంగా ఆయన కుమారుడు వేల్పుల రవి కుమార్‌ను మరియు వారి కుటుంబ సభ్యులను, ప్రముఖులు పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. దాసు మాస్టారు తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి,? నివాళులర్పించారు. వేల్పుల దాసుమాస్టారు కి నివాళులర్పించిన వారిలో ప్రముఖులు చల్లా వైకుంఠ రావు , పిడికిటి కోటేశ్వరరావు , ఆనంగి శ్రీనివాస్ , పిడికిటి శ్రీనివాస్ మరియు బెజవాడ శ్రీనివాస రావు ఉన్నారు. తన పూజ్య తండ్రి వేల్పుల దాసు మృతి తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ కష్ట సమయంలో తమ స్వగృహానికి విచ్చేసి, నాన్న చిత్రపటానికి నివాళులర్పించి, నన్ను మరియు మా కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆత్మీయులకి "కృతజ్ఞతలు" అని వేల్పుల రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పాఠశాలల్లో సర్దుబాటు కంటే ముందే పదోన్నతులు చేపట్టాలి

- ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి
- రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాలతో వెంటనే ప్రత్యేక సమావేశం నిర్వహించాలి
- నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**విజయవాడ,జూన్ 22 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని పాఠశాలల్లో సర్దుబాటు ప్రక్రియను అమలు చేయడానికి ముందే పదోన్నతులు చేపట్టాలని దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాస రావు కోరారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద సంఖ్యలో స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు వాటిని వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో అవసరమైన మేరకు ఎం టి ఎస్, క్లస్టర్ ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి బోధనకు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యా రంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించేందుకు రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని ప్రభుత్వం రెండు నెలల క్రితం ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు సమావేశం నిర్వహించకపోవడం విచారకరమన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు, ఖాళీల భర్తీ, పదోన్నతులు, సర్దుబాట్లు తదితర అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం వెంటనే రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

## మినీ గురుకులం లో ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్





**గూడూరు,జూన్ 22 (వార్తాప్రభ) :** ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా నెల్లూరు జిల్లా గూడూరు మినీ గురుకులంలో ఇంటర్నేషనల్ యోగ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ మరియు తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అందరితో యోగా గురువు రాజ్ కుమార్ శిష్యులు అసిస్టెంట్ యోగా ట్రైనర్ ఎస్కే షమీన్, యోగా ట్రైనర్ చాంద్ ప్రాణ-యాయమ చేయించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనము నుండే యోగ మీద మక్కువ పెంచుకొని ప్రతిరోజు దినచర్యగా యోగాసనాలు చేస్తే ఆరోగ్యంగా ఉండేందుకు మరియు జ్ఞాపకశక్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. కావున మీరందరూ ప్రతి రోజు యోగా, ధ్యానం, క్రీడలను దిన చర్యగా పాటించి ఇష్టపడి చదివి భవిష్యత్తులో మీరందరూ ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే షమీన్ , చాంద్ సహిర్ ,లావణ్య , అంకమ్మ ,పద్మావతి మరియు విద్యార్థునులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## టౌన్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ అట్లూరి ఆధ్వర్యంలో ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ



**హనుమాన్ జంక్షన్,జూన్ 22 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు హనుమాన్ జంక్షన్ టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( SIR ) కార్యక్రమంలో దీూాలతో కలసి ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీని పరిశీలించారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని అట్లూరి శ్రీనివాస్ సూచించారు.

## భక్తులను మోసం చేస్తున్న మాంసం విక్రేయతల పట్టివేత



**పెనుగంచిప్రోలు,జూన్ 22 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామం లో మునేరు అవతల మామిడి తోటల సమీపంలో మాసం విక్ర యి స్తున్న వారిని పోలీసులు అదుపులో కీ తీసుకున్నారు, విచారణలో యాట మాసం అన్ని చెప్పి తిరుపతమ్మ అమ్మ వారి ఆలయాని కి వచ్చిన భక్తుల ను మోసం చేస్తూ ఇతర జంతువుల మాసం విక్రయి స్తున్నట్లు గుర్తించారు, దీనితో వారివద్ద ఉన్న మాంసాన్ని స్వాదినం చేసుకొని నిర్వీర్యం చేశారు, భక్తుల ను మోసం చేస్తూ మాసం విక్రయి స్తే కేసులు నామోదు చేసి రిమాండ్ కు పంపిస్తామని ఎస్ ఐ అర్జున్ హెచ్చరించారు..

# పెద్దపల్లిలో అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీ!!

**64 ఖాళీలకు నోటిఫికేషన్ విడుదల**
**జూలై 6 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు**
**అంగన్‌వాడీ టీచర్ పోస్టుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రకటన**



**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**పెద్దపల్లి జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నోటిఫికేషన్ విడుదల చేశారు. జిల్లాలోని రామగుండం ఐసీడీఎస్ ప్రాజెక్టులో 4, పెద్దపల్లి ప్రాజెక్టులో 17, మంథని ప్రాజెక్టులో 43 పోస్టులు ఖాళీగా ఉండగా, వీటి భర్తీ కోసం అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. దరఖాస్తులు పూర్తిగా ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరించబడతాయని, అభ్యర్థులు https://mis.tgwdcw.nic.in వెబ్‌సైట్ ద్వారా జూలై 6, 2026 సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత అంగన్‌వాడీ కేంద్రం ఉన్న గ్రామం లేదా మున్సిపల్ వార్డుకు చెందిన స్థానిక మహిళలే అర్హులని, ఇంటర్‌మీడియట్ ఉత్తీర్ణతతో పాటు జూలై 1 2026నాటికి 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్లు అమలు చేయబడతాయని వివరించారు. వినికిడి యంత్రాల సహాయంతో వినగలిగే హెచ్‌హెచ్ అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుతో పాటు ఎస్ఎస్‌సీ మెమో, జనన ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, ఇంటర్‌మీడియట్ సర్టిఫికేట్, కుల, దివ్యాంగులు, అనాథ ధృవీకరణ పత్రాలు తదితర అవసరమైన పత్రాలను జతచేయాలని సూచించారు. ప్రజావాణి లేదా కార్యాలయాలకు నేరుగా సమర్పించిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవని, ఆన్‌లైన్‌లో సమర్పించినవే చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేశారు. అవసరమైతే నియామక ప్రక్రియను ఏ దశలోనైనా రద్దు చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుందని తెలిపారు.

## యాంటీ డ్రగ్ అవేర్నెస్"పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అందరం కలిసికట్టుగా పోరాడాలి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నాడు "యాంటీ డ్రగ్ అవేర్నెస్" పోస్టర్లను జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లకు పోస్టర్లు, బ్యానర్లు, యాంటీ డ్రగ్స్ సోల్జర్ సెల్ఫీ పాయింట్లు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జూన్ 22 నుంచి 26 వరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాఠశాలలు, కళాశాలలో, పట్టణాల్లో, గ్రామాలలో మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించి అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. సమాజంలో మార్పు వచ్చినప్పుడే డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించగలమని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన కదలికలను గమనిస్తూ ఉండాలని సూచనలు చేశారు. గంజాయి అక్రమ రవాణా చేసిన వినియోగించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**శేరిలింగంపల్లి,జూన్ 22 (వార్తాప్రభ):**మాదాపూర్ డివిజన్ అయ్యప్ప సొసైటీలో సోమవారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. మాదాపూర్ సర్కిల్ పరిధిలో 5,950 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు అందజేస్తున్నట్లు చెప్పారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు,ప్రజాప్రతిని ధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అనురాగ్ లో ప్రపంచ యోగ దినోత్సవము







**కాప్రా,జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి):** యెల్లారెడ్డి గూడ లో కల అనురాగ్ ప్రత్యేక పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులైన డా. రామ్, మానసిక దివ్యాంగులతో కలిసి జ్యోతి ప్రజ్వలను చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. రామ్ మాట్లాడుతూ యోగ ఆరోగ్యకరమైన మరియు సమతుల్య జీవన విధానానికి ఎంత ముఖ్యమని వివరించారు. యోగ పిల్లల సమగ్ర అభివృద్ధికి దోహదపడటమే కాకుండా వారిలో ఆత్మవిశ్వాసం మరియు స్వావలంబనను పెంపొందిస్తుందని తెలిపారు. స్పెషల్ ఎడ్యుకేటర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక పిల్లలకు అనువైన మరియు సులభమయిన యోగ ఆసనాలు మరియు ప్రాణాయామము లతో కార్యక్రమమును నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు. చివరగా ప్రతి ఒక్కరు నిత్యం యోగ సాధన చేయాలని, యోగ ప్రయోజనాలను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. చివరగా అందరికి అల్పాహారమును నిర్వాహకులు అందించారు.

# లోక్ అదాలత్‌లో 6,545 కేసుల పరిష్కారం!!

**● 83 సైబర్ బాధితులకు రూ.73.67 లక్షల రిఫండ్ ● లక్ష్యానికి మించి కేసుల సెటిల్‌మెంట్ ● పోలీసు-న్యాయవ్యవస్థ సమన్వయంతో విజయం ● పెండింగ్ కేసులకు వేగవంతమైన పరిష్కారం ● కృషి చేసిన సిబ్బందికి రివార్డుల ప్రకటన ● రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ విశేష ఫలితాలను సాధించింది. ప్రజలకు త్వరిత న్యాయం అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లు, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కాంపౌండబుల్ కేసులకు పరిష్కారం లభించింది. ఐపీసీకి సంబంధించిన 637 కేసులు, ప్రత్యేక చట్టాల కింద నమోదైన 46 కేసులు, 3,097 ఈ-పెట్టి కేసులు, 2,809 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, విపత్తు నిర్వహణ చట్టానికి సంబంధించిన 2 కేసులు కలిపి మొత్తం 6,545 కేసులు పరిష్కారమవడం విశేషం. ఇదే సమయంలో సైబర్ నేరాల బాధితులకు కూడా ఊరటనిస్తూ 83 కేసుల్లో మొత్తం రూ.73.67 లక్షలకు పైగా నగదు తిరిగి అందజేయబడింది. ఇందులో కమిషనరేట్ పరిధిలోని 76 కేసుల్లో రూ.27.35 లక్షలు, సీసీఎస్ రామగుండం పరిధిలోని 7 కేసుల్లో రూ.46.32 లక్షలు బాధితులకు చేరాయి. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా స్వల్ప చట్టపరమైన కేసులకు వేగవంతమైన పరిష్కారం లభించిందని, ప్రజల సమయం, ధనం ఆదా కావడంతో పాటు న్యాయ ప్రక్రియపై విశ్వాసం మరింత బలపడిందని పేర్కొన్నారు. గత 15 రోజులుగా పోలీసులు, కోర్టు సిబ్బంది కేసుల్లో ఉన్న పక్షాలను స్వయంగా కలిసి రాజీ మార్గం ద్వారా త్వరిత న్యాయం పొందవచ్చని అవగాహన కల్పించడంతో లక్ష్యాన్ని మించి ఫలితాలు సాధించగలిగామని తెలిపారు. విజయవంతమైన నిర్వహణకు కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు న్యాయవ్యవస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించిన ఆయన, ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి త్వరలో రివార్డులు ప్రకటించనున్నట్లు వెల్లడించారు.

# మోదీ సుపరిపాలనకు గుర్తుగా విద్యా కానుకలు!!

**● చిన్నారుల భవిష్యత్తుకు బీజేపీ చేయూత ● విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ ● విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది అని సందేశం ● ప్రజా సంక్షేమమే మోదీ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి**





**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నియోజకవర్గంలో విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు పూయించిన ఓ హృదయాన్ని హత్తుకునే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ 12 ఏళ్ల సుపరిపాలన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి సహకారంతో జనగామ మండల పరిధిలోని 7వ డివిజన్ పవర్ హౌస్ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ ఉచితంగా పంపిణీ చేశారు. పిల్లల చేతుల్లో విద్యా సామగ్రి అందజేస్తూ, "విద్యే భవిష్యత్తుకు బంగారు బాట" అనే సందేశాన్ని నాయకులు స్పష్టంగా తెలియజేశారు. చిన్నారుల ఆనందం, వారి కళ్లలో కనిపించిన ఆశలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమాజ అభివృద్ధికి విద్య, సంక్షేమం రెండు చక్రాల వంటివని పేర్కొంటూ, చిన్నారుల భవిష్యత్తు బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తడగొండ నర్సయ్య, గుండబోయిన భూమయ్య, బియ్యాల మహేందర్, బండారి శ్యామ్, జక్కన బాలు, కల్యాణ్, పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ సీఎస్ఆర్‌తో కంప్యూటర్ శిక్షణ పూర్తి!!

**● యువతకు డిజిటల్ నైపుణ్యాల పెంపు ● శిక్షణార్థులకు త్వరలో ప్రభుత్వ ధ్రువపత్రాలు ● భవిష్యత్ విజయాలకు ఈ శిక్షణ పునాది ● దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత**




**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్టీపీసీ రామగుండం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, డిజిటల్ నైపుణ్యాల పెంపుదల లక్ష్యంగా నిర్వహించిన రెండు నెలల సర్టిఫైడ్ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం సోమవారం విజయవంతంగా ముగిసింది. సాయిసేవా సమితి సమీపంలోని వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌లో జరిగిన ముగింపు కార్యక్రమానికి దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి సభ్యులు, అధ్యాపకులు, సీఎస్ఆర్ ప్రతినిధులు, శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్టీపీసీ రామగుండం సీఎస్ఆర్ విభాగం, దీప్తి మహిళా సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్




(డీసీఏ), డిప్లొమా ఇన్ కంప్యూటరైజ్డ్ ట్యాలీ విత్ జీఎస్టీలలో ప్రాక్టికల్, పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా రాఖీ సమంత మాట్లాడుతూ, "నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి యువకులకి అవసరమైన అర్హతగా మారింది. ఈ శిక్షణ ద్వారా మీరు పొందిన జ్ఞానం, నైపుణ్యాలు మీ భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు బలమైన పునాది అవుతాయి. నేర్చుకోవడం ఎప్పుడూ ఆపకుండా నిరంతరం కొత్త విషయాలను అలవర్చుకుంటూ ముందుకు సాగాలి. మీ విజయమే సమాజ అభివృద్ధికి దోహదపడుతుంది" అని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వ ఉపాధి శాఖ నుంచి ధ్రువపత్రాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజ అభివృద్ధి, యువత సాధికారత, నైపుణ్య వికాసానికి ఎన్టీపీసీ రామగుండం కట్టుబడి పనిచేస్తోందని, ఇలాంటి కార్యక్రమాలు యువత భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్నాయని వారు వివరించారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## రైతు సమస్యలను పరిష్కరించండి

**తాసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చిన ఏఐకేఎస్ నాయకులు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు డిమాండ్ చేశారు సోమవారం సుజాతనగర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వనం,కృష్ణ ప్రసాద్ కు ఏఐకేఎస్ ఇచ్చిన పిలుపుమేరకు రైతాంగ సమస్యలు పైన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిపిఐ నాయకులతో కలిసి ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు యూరియా యాప్ ద్వారా కాకుండా ఎలాంటి షరతులు లేకుండా యూరియా అందించాలని తెలిపారు రైతులు గతంలో తీసుకున్న రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను అందించాలని తెలియజేశారు పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలను వెంటనే తగ్గించాలని అన్నారు సన్న రకం వడ్లకు బోనస్ అందించాలని కోరారు పంట పొలాలకు నీటి సరఫరా చివరి ఆయకట్టు వరకు అందించాలని కాలువల ద్వారా నీరు వెళ్లే మార్గంలో పేరుకుపోయిన చెత్తను తొలగించి అంతరాయం లేకుండా నీరు సరఫరా చేయాలని కోరారు తెలంగాణ ప్రభుత్వం న్యాయమైన రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య దస్రు జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు మండల సహాయ కార్యదర్శి తాళ్లూరి ధర్మారావు ఏఐటియుసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ సిపిఐ మండల నాయకులు కుమారి కృష్ణ గడ్డం రాజేందర్ సిపిఐ నాయకులు ప్రజాసంఘాల బాధ్యులు రైతులు పాల్గొన్నారు

## రైతు వేదికలలో విత్తన మేళా

**వ్యవసాయ అధికారి జి నర్మదా**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వార్తాప్రభా (ప్రతినిధి) సుజాతనగర్,ఈ నెల 23 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు సుజాతనగర్ రైతు వేదికలో విత్తన మేళా జరుగుతుందని ఒక్క ప్రకటనలు తెలిపిన వ్యవసాయ అధికారి జి నర్మద ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విత్తన మేళా లో సన్న వడ్లు విత్తనాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలు మరియు నానో యూరియా, నానో డి. ఏ.పి లు లభ్యమవుతాయని సుజాతనగర్ మండల రైతు సోదరులు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోగలరుఅని తెలిపారు

## సినీ నిర్మాత, తెలంగాణ ఉద్యమనేత గొట్టిముక్కల పద్మారావు కన్నుమూత



**కూకట్ పల్లి, జూన్ 22(వార్తాప్రభ)** :ప్రముఖ సినీ నిర్మాత, తెలంగాణ ఉద్యమ నాయకుడు, రాజకీయ నేత గొట్టిముక్కల పద్మారావు కన్నుమూశారు. వివేకానంద నగర్ లోని తన నివాసంలో ఆదివారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. పద్మారావు మృతితో రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తెలంగాణ ఉద్యమంలో గొట్టిముక్కల పద్మారావు కీలక పాత్ర పోషించారు. ఆయన మృతిపట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు.

## మున్సిపల్ కమీషనర్ కు నేతాజీ నగర్ వాసులతో కలిసి వినతిపత్రం అందజేసిన "భేరి"



**హైదరాబాద్,జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన కు నేతాజీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలపై నేతాజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బేరీ రాశీచందర్ యాదవ్ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సోమవారం రోజు వినతి పత్రం అందజేశారు.నల్లగండ్ల చెరువు నుండి 33 ఫీట్ల నాలా నిర్మాణం జరుగుతుందనీ, నేతాజీ నగర్ కాలనీలో పేద మధ్యతరగతి కుటుంబాలు జీవిస్తున్నారనీ తెలిపారు. నేతాజీ నగర్ రెండు రోడ్లు 33 ఫీట్ల నాలా వెడల్పు కార్యక్రమంలో భాగంగా రోడ్లు 33 ఫీట్లు నాలా వెడల్పులు రోడ్లు పోతున్నాయనీ, దాంతో కాలనీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది, కాబట్టి నాలా కొద్దిగా అటు జరుపుకొని నిర్మించాలని కోరారు. మరి కాలనీలో మురుగునీరు నిలబడి వాసన వెదజల్లుతోందనీ, దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు 33 ఫీట్ల నాలాకి ఈ ఔట్లెట్ ఇవ్వాల్సిందిగా కోరుతూ అండర్ గ్రౌండ్ డ్రైనింగ్ వేయాలన్నారు. కాలనీలోని ప్రధానమైన రోడ్డు సిసి రోడ్లు 2వేయాలని దాదాపు 3000 మంది పేద మధ్య తరగతి వాళ్ళు నివసిస్తున్నారు కాబట్టి చిన్నపిల్లలకు వృద్ధులకు పార్కు స్థలము లేదు కాబట్టి పార్కును అభివృద్ధి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ పైన విషయాలపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కమిషనర్ సానుకూలన స్పందిస్తూ త్వరలోనే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్,నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రసాద్, రాజు, గణేష్, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## ప్రజల ముందుకు కూటమి ప్రొగ్రెస్ రిపోర్ట్...బాబు మార్క్ అంటే ఇదే !

ఏపీ సీఎం చంద్రబాబు అనుభవం ప్లస్ వ్యూహం కలిగిన నేత. ఆయన సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో రాణించడానికి తనదైన రాజకీయ చతురత కారణం. ఎప్పటికపుడు కొత్తగా ఆలోచనలు చేయడం. ప్రజల నాడిని పట్టుకోవడానికి ఉత్సాహపడడం. ఈ విధంగా చేస్తూ బాబు అనేక సార్లు విజయం సాధించారు. కోట్లాది మంది ప్రజల మనసులలో ఏముందో తెలుసుకోవడం బహు కష్టం. కానీ చంద్రబాబు మాత్రం ఈ విషయంలోనూ ఎంతో ముందుంటారు. అందుకే ఆయన వ్యూహాలు ఎపుడూ తప్పు కావు ఒకటి రెండు సందర్భాల్లో తప్ప. అందుకే ఆయన సక్సెస్ రేటు కూడా ఎక్కువ అని చెబుతారు. రెండేళ్ళ పాలన గురించి : ఒక అయిదేళ్ల ప్రభుత్వానికి రెండేళ్ళ కాలం అంటే కీలకమైనది. ఈ ఏడాది తరువాతనే జనంలో ఒక ఒపీనియన్ స్టార్ట్ అవుతుంది. అది నెమ్మదిగా బలపడితే వ్యతిరేకత పెరిగితే ఇక ఎన్ని చేసినా చాలా కష్టం అవుతుంది. అందుకే కూటమి పాలన రెండేళ్ళు పూర్తి అయిన దాని మీద బాబు తిరుపతిలో విజయోత్సవ సభను నిర్వహించారు. అంతే కాదు ప్రతీ నియోజకవర్గంలో జిల్లా స్థాయిలోనూ విజయోత్సవ సభలను నిర్వహించేలా కూడా చర్యలు తీసుకున్నారు. ఇపుడు నేరుగా ప్రజల వద్దకు ప్రజా ప్రతినిధులను పంపిస్తున్నారు. అయితే వారితో పాటుగా ప్రోగ్రెస్ రిపోర్టులను కూడా వెంట తీసుకుని వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏపీలో కూటమి పాలన మీద పది అంశాలకు సంబంధించి రిపోర్టులను తయారు చేయమని ముఖ్యమంత్రి ఇప్పటికే సంబధింత శాఖలను ఆదేశించారు. 2024 కి ముందు అయిదేళ్ళ వైసీపీ పాలన ఎలా ఉంది. తమ ప్రభుత్వం వచ్చాక చేసింది ఏమిటి అన్న తేడాను స్పష్టంగా జనాలకు వివరించడానికే ఈ అంశాలను ఎంచుకున్నారని అంటున్నారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, టూరిజం అంశాలతో డెవలప్మెంట్ ప్రోగ్రెస్ రిపోర్టు ఉంటుంది. అదే విధంగా కొత్తగా తెచ్చిన పాలసీలు, అనుసరించిన విధానాలు, చేపట్టిన సంస్కరణలతో గుడ్ గవర్నెన్స్ ప్రోగ్రెస్ రిపోర్టు ఉంటుంది. ఇక సంక్షేమం, పీ4 వంటి వాటితో వెల్ఫేర్ -- ఎంపవర్మెంట్ ప్రోగ్రెస్ రిపోర్ట్ ని విడుదల చేస్తారు. వీటిని ప్రోగెస్ రిపోర్ట్ 2024-26 పేరుతో విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు అధికారులను ఆదేశించారు. ఇక టీడీపీ కూటమి ప్రభుత్వం 2024లో అధికారం చేపట్టిన వెంటనే గత ప్రభుత్వ పాలనలో జరిగిన విధ్వంసంపై ఇచ్చిన ఏడు శ్వేత పత్రాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులా ఈ ప్రోగ్రెస్ రిపోర్టులు ఉండాలని బాబు సూచించారు. రెండేళ్ల క్రితం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది, పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి, విద్యుత్ రంగం, శాంతి భద్రతలు, మైనింగ్, ఎక్సైజ్ రంగాలపై ముఖ్యమంత్రి శ్వేత పత్రాలని అప్పట్లో విడుదల చేశారు. గత ప్రభుత్వంలో విధ్వంసమైన రాష్ట్రాన్ని రెండేళ్లలో వికాసం వైపు ఎలా తీసుకెళ్లింది అన్నదే ఇపుడు ప్రోగ్రెస్ రిపోర్టులో ఉండబోతోంది. రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతలా పురోగతి సాధించింది వంటి అంశాలను తాజా ప్రోగ్రెస్ రిపోర్టులో పొందుపరుస్తున్నారు. వైసీపీ హయాంలో ఇబ్బంది పడిన సర్కార్ బండిన గాడిన పెట్టి పాలనను సజావుగా జరిగేలా చూశామని ప్రోగ్రెస్ రిపోర్టుల ద్వారా చంద్రబాబు చెప్పనున్నారు. అంతే కాదు రెండేళ్లలో చాలా శాఖల్లో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని గుర్తు చేయనున్నారు. జూలై 18వ తేదీనాటికల్లా మొత్తం అన్ని రిపోర్టులు విడుదల చేసేలా ప్రణాళికను సిద్ధం చేయాలని బాబు అధికారులకు సూచించారు. ఇవన్నీ విడుదల చేసిన తర్వాత అన్నీ కలిపి పుస్తక రూపంలో తీసుకురావాలని కూడా ఆయన ఆదేశించారు. కేవలం ఈ ఏడాది మాత్రమే కాదని ప్రతీ ఏడాది ప్రోగ్రెస్ రిపోర్టులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.

## పోలీసుల వేధింపుల వల్లే క్రాంతి కుమార్ మృతి - మాజీ మంత్రి వెలంపల్లి

### ఇది ఆత్మహత్య కాదు, ప్రభుత్వ హత్యే - మాజీ మంత్రి వెలంపల్లి




**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి ప్రభుత్వంలో బాధితుడు క్రాంతి కుమార్ మరణం పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర దిగ్భ్రాంతిని, నిరసనను వ్యక్తం చేసింది. మృతుడు క్రాంతి కుమార్ చనిపోయే ముందు రికార్డు చేసిన సెల్ఫీ వీడియోను చూస్తే, పోలీసుల వేధింపుల కారణంగానే అతను ప్రాణాలు కోల్పోయాడనే విషయం స్పష్టమవుతోందని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. విజయవాడలోని బందరు రోడ్, ఫకీరు గూడెంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యుడైన పేరుపోగు వెంకటేశ్వరరావును, మృతుడి ముగ్గురు చిన్న పిల్లలను వైఎస్సార్సీపీ మాజీ మంత్రులు మేరుగ నాగార్జున, వెలంపల్లి శ్రీనివాసరావు మరియు ఇతర నేతలు, కో-ఆర్డినేటర్లు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు క్రాంతి కుమార్ తన మరణవాంగ్మూలంలో "నేను ఎస్సీ కులంలో పుట్టడమే పాపమా" అని ఆవేదన వ్యక్తం చేయడం అత్యంత బాధాకరమని, ఇది ఆత్మహత్య కాదు, ముమ్మాటికీ కూటమి ప్రభుత్వం చేసిన 'ప్రభుత్వ హత్యే'నని తీవ్రంగా మండిపడ్డారు.ముగ్గురు చిన్న పిల్లల తండ్రి అయిన క్రాంతి కుమార్ మరణించి ఆరు రోజులు కావస్తున్నా కూటమి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం దుర్మార్గమని వెలంపల్లి విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ప్రతిరోజూ ఇదే రహదారి గుండా ప్రయాణిస్తున్నప్పటికీ, బాధితులను పరామర్శించే తీరిక లేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఒక డిప్యూటీ సీఎంగా ఉంటూ పవన్ కళ్యాణ్ బాధితుడిని, అతని కుటుంబాన్ని 'రౌడీషీటర్లు, క్రిమినల్స్' అని మరింతగా వేధించేలా మాట్లాడటం బాధ్యతారాహిత్యమని దుయ్యబట్టారు. గతంలో చంద్రబాబు నాయుడు "ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా?" అని అన్న మాటలను గుర్తు చేస్తూ, ఈ ప్రభుత్వానికి బడుగు, బలహీన, దళిత వర్గాలంటే తీవ్ర చులకన భావం ఉందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ విజయానికి కారకుడైన వెంకటేశ్వరరావు కుటుంబానికే న్యాయం చేయలేకపోతే, ఇక సామాన్యులకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు.ఈ ఘటనపై హోం మంత్రి అనిత వైఖరిని కూడా ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. హోం మంత్రి కేవలం తనపై విమర్శలు వచ్చినప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసులను వాడుకుంటున్నారు తప్ప, నిజంగా దళితులకు అన్యాయం జరిగినప్పుడు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు పోలీసులు కేవలం తూతూమంత్రంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారే తప్ప, బాధ్యులైన వారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని, ఎవరినీ అరెస్ట్ చేయలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా పోలీసులు ఈ ఘటనను సుమోటోగా స్వీకరించి, క్రాంతి కుమార్ చావుకు కారణమైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భారీ నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, లేనిపక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున లీగల్ గా మరియు అన్ని విధాలుగా అండగా ఉండి న్యాయం జరిగే వరకు పోరాడుతామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ పరామర్శ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి బాధిత కుటుంబానికి మద్దతుగా నిలిచారు.

# "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా"

- 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు
- పాల్గొన్న 8 వ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సిసి అధికారులు




**విజయవాడ పశ్చిమ, జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగ తప్పనిసరి అని పలువురు ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ యన్ సిసి అధికారులు చెప్పారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 12 ప్రదేశాలలో ఎన్‌సిసి క్యాడెట్లు ఎంతో ఉత్సాహంగా, చురుకుగా పాల్గొని జరుపుకున్నారు. గాంధీ హిల్, క్ట?బీఎన్ కాలేజ్, ఎస్ కే పి వి హిందూ హైస్కూల్, గన్నవరం హ్యాంగర్ వివిధ ప్రదేశాలలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రూప్ కెప్టెన్, కమాండింగ్ ఆఫీసర్ కె వి శ్రీనివాస్, ఫ్లైట్ లెఫ్టినెంట్ సూరజ్ సింగ్, జూనియర్ వారెంట్ ఆఫీసర్స్ కె.ఆర్ సూరజ్, రోషన్ ప్రభాత్, జి సి ఐ హారిక తో పాటు మొత్తం 562 మంది ఎన్‌సిసి క్యాడెట్లు 8 మంది పిఐ స్టాఫ్, 10 మంది ఎఎన్ఓలు, సిటిఓలు పాల్గొన్నారు. గాంధీ కొండపై జరిగిన కార్యక్రమానికి జాతీయ పతక విజేత అనూష తో పాటు ఆమె బృందం నాయకత్వం వహించారు. వారు యోగా సెషన్‌ను ప్రదర్శించి, అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతపై క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. శారీరక దృఢత్వం, మానసిక శ్రేయస్సు, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో యోగా యొక్క ప్రాముఖ్యతను ఆమె వివరించారు. అలాగే, సమతుల్య వ్యక్తిత్వాన్ని పెంపొందించడంలోను, దైనందిన జీవితంలో మొత్తం పనితీరును మెరుగుపరచడంలో యోగా శారీరక విద్య యొక్క పాత్రను ఆమె వివరించారు. క్యాడెట్లు ఆరోగ్యం, శ్రేయస్సు, స్వీయ క్రమశిక్షణ పట్ల తమ నిబద్ధతను ప్రదర్శిస్తూ, వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, సమాజంలో దాని ప్రయోజనాలను ప్రోత్సహించాలని ప్రతిజ్ఞతో ఈ కార్యక్రమం ముగిసింది.

# యనమలకుదురు శివాలయం తరహాలో దుర్గగుడిని అభివృద్ధి చేయాలి

### ప్రభుత్వానికి సామాజిక వేత్త ఆకుల శ్రీనివాస్ విన్నపం



**విజయవాడ పశ్చిమ జూన్ 22: (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయాన్ని యనమలకుదురు శివాలయమును అభివృద్ధి చేసిన తరహాలో అభివృద్ధి చేయడం అత్యవసరమని ప్రభుత్వానికి ప్రముఖ సామాజికవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దుర్గమ్మ ఆలయానికి ఎంతో చారిత్రక నేపథ్యం , భక్తి ప్రాముఖ్యత ఉందని, నిత్యం వేలాది మంది భక్తులు సందర్శించే ఈ క్షేత్రం, తగినంత అభివృద్ధికి నోచుకోక భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం, ప్రణాళికా లోపం వల్ల అమ్మవారి ఆలయ అభివృద్ధి అడుగు ముందుకు పడటం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం అని అన్నారు. దుర్గ గుడికి అధికారులు మారుతున్నారు కానీ పరిస్థితి మారడం లేదనీ, ఆలయ అభివృద్ధి మాత్రం ఆమడ దూరంలోనే ఉందనీ ఆకుల శ్రీనివాస్ వివరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా మౌలిక సదుపాయాలను కల్పించడంలో దేవస్థానం విఫలమవుతోందన్నారు. దుర్గ గుడికి సమీపంలోని యనమలకుదురు శివాలయం అభివృద్ధిని చూస్తుంటే, అధికారులు ఎలా పనిచేయాలో అర్థమవుతుందన్నారు. యనమలకుదురు కొండపై శివాలయం ఉన్న కొండనే విస్తరిస్తూ, భక్తులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ, ఎంతో వేగంగా అద్భుతంగా అభివృద్ధి చెందుతోందని ఉదహరించారు. ఒక చిన్న ఆలయం ఇంత వేగంగా అభివృద్ధి చెందుతుంటే, చారిత్రక నేపథ్యం ఉన్న కనకదుర్గమ్మ ఆలయం ఎందుకు వెనుకబడి ఉందనేది భక్తుల నుంచి మిలియన్ డాలర్ల ప్రశ్నగా వినబడుతోందని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇప్పటికైనా దేవస్థాన అధికారులు పాలక మండలి కొండ విస్తరణ మరియు ఆధునీకరణపై దృష్టి సారించి, భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన కోరారు.

# అర్హులైన లబ్ధిదారుల ఇళ్లకు యాజమాన్య హక్కులు ..

### దశాబ్దాల కల కూటమి ప్రభుత్వం తో సాకారం టీడీపీ రాష్ట్ర బీసీ నాయకులు గుర్రం కొండ..







**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దశాబ్దాలుగా కొండ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న పేద ప్రజల ఇళ్ల పట్టాల విషయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని టీడీపీ రాష్ట్ర బీసీ నాయకులు గుర్రం కొండ అన్నారు . జీ వో నెంబర్ 30 ప్రకారం కొండ పోరంబోకు ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో సోమవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్ లో జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, మాజీ కార్పొరేటర్లు, కూటమినేతలతో కలిసి టీడీపీ రాష్ట్ర నాయకుడు గుర్రం కొండ వినతులు స్వీకరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పథకం కింద కూటమి ప్రభుత్వం అత్యధిక సంఖ్యలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడే పేద ప్రజలకు పింఛన్లను అందిస్తుందన్నారు దశాబ్దాలుగా కొండ ప్రాంతంలో నివసిస్తున్న పేదల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసిందని తెలిపారు..అర్హులైన లబ్ధిదారులకు స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు..కష్టాల్లో ఉన్నవారికి పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయం అండగా నిలుస్తుందని తెలిపారు .ఎమ్మెల్యే సుజనా చౌదరి, "సుజనా ఫౌండేషన్" ద్వారా విద్యా, వైద్యం , ఆరోగ్య రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారని కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేద ప్రజలకు ఉచితంగా అందిస్తూ పేదలకు అండగా నిలబడ్డారన్నారుఎమ్మెల్యే సుజనా చౌదరి నాయకత్వంలో పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి ,సంక్షేమ సూచికలో రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిలిచిందని గుర్రంకొండ తెలిపారు..సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ బాడిత శంకర్ ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు నిరంతరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ కోరారు...ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా తెలుసుకుంటూ పరిష్కరించారు.ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు అందజేశారు.. సామాజిక పెన్షన్లు, ఇళ్ళ రిజిస్ట్రేషన్లు, నూతన ఇంటికొరకు దరఖాస్తులు, తాగునీటి ఇబ్బందులు, వైద్యం సాయం తదితర అంశాలపై వినతులు అందాయని కూటమి నేతలు పేర్కొన్నారు.. 46 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పోతినిడిలోకేష్, 46 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు బాదర్ల శివ, మాజీ కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్,మహ్మద్ అబ్దుల్ ఖాదర్, నాగోతి రామారావు ,టీడీపీ మైనార్టీ మోర్చా జిల్లా సెక్రటరీ షేక్ కరిముల్లా, 38 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు సురభి బాలు, జనసేన నేత బొల్లేపల్లి కోటేశ్వరరావు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

# ప్రజల సమస్యలపై శాఖాధిపతులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కమిషనర్ పాల్గొని ప్రజల వినతులను స్వీకరించారు.ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కమిషనర్, గతంలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని శాఖాధిపతులతో చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు.మున్సిపల్ సేవల కోసం రూపొందించిన "పురమిత్ర" యాప్‌లో నమోదవుతున్న ఫిర్యాదులను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను ఒక శాఖ నుండి మరో శాఖకు మళ్లించడం కాకుండా, సంబంధిత అధికారులు స్వయంగా స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని కమిషనర్ స్పష్టం చేశారు. శాఖలన్నీ పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు.ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 21 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో పట్టణ ప్రణాళిక శాఖకు సంబంధించిన అక్రమ నిర్మాణాలు 8, రోడ్ల ఆక్రమణలు వంటి అంశాలపై ఎక్కువ ఫిర్యాదులు నమోదు కాగా, రెవెన్యూ 2, ఇంజనీరింగ్ 5, ప్రజారోగ్య శాఖలకు సంబంధించిన 4, యూసీడి 2, ఫిర్యాదులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును అధికారులు స్వయంగా పరిశీలించి, ప్రజలకు స్పష్టమైన మరియు శాశ్వత పరిష్కారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఏ. రవీంద్రరావు, డాక్టర్ డి. చంద్రశేఖర్, కె. శకుంతల, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్) చంద్రశేఖర్,అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్, బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గా యేమినేని రమేష్ గౌడ్ నియామకం.



**గుంటూరు జూన్ 21 ( వార్తాప్రభ ప్రతినిధి ) :-** నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటా ఫోటో ఫ్యాకల్టీ శివాజీ నేతృత్వంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ని బలోపేతం దిశగా నూతన ఒరవడికతో ఉత్సాహవంతులైన వారిని జిల్లాల వారీగా నూతన అధ్యక్షులను ఎన్నుకొనే ప్రక్రియలో భాగంగా గుంటూరు జిల్లాకు సంబంధించి ఫోటో స్టూడియోతో పాటు అత్యాధునిక టెక్నాలజీతో కూడిన వీడియో గ్రాఫిక్స్ లో యాభై సంవత్సరాల అపార అనుభవజ్ఞంతో పాటు చిన్న పెద్ద అంటూ తారతమ్యం లేకుండా చిరునవ్వులొలికిస్తూ సహృదయంతో ఆప్యాయంగా పలకరించే మంచి మనస్సున్న మృదు స్వభావి పరులైన యేమినేని రమేష్ గౌడ్ ని జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వారి ఏకగళ సంయుక్త మద్దతును పరిశీలించిన మీదట ఫోటో ఫ్యాకల్టీ శివాజీ యేమినేని రమేష్ ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శివాజీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఏ.పి లో ఇప్పటి వరకు ఎన్నడు ఎరుగని రీతిలో పల్లెటూళ్ళతో పాటు పట్టణాలలోని యావన్మంది ఫోటో గ్రాఫర్లకు అసోసియేషన్ ఉనికిని విన్నవించి మూకుంబడితో ఒక ధృఢమైన అసోసియేషన్ గా ఏర్పాటు చేయడం ఆంధ్రప్రదేశ్ లో ఇదే పప్రథమని ఉపదేశించారు. గుంటూరు జిల్లాకు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన యేమినేని రమేష్ ని జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అందరు కలిసికట్టుగా తమ ఉల్లాస భావాన్ని వ్యక్తంజేస్తూ కృతజ్ఞతా భావంతో అభినందనలు తెలిపారు .

## పారిశుద్ధ్య కార్మికులను కాంట్రాక్ట్ చేసే ఆలోచనలు విరమించుకోవాలి

### శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ కు ఏఐటియుసి వినతి




**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పారిశుద్ధ్య కార్మికుల పొట్ట కొట్టే విధంగా కాంట్రాక్టర్లకు అప్పగించే విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని ఆ మేరకు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ కు విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శిబుద్దె రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం వినతి పత్రం సమర్పించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం ఉదయం శాసనసభ్యులు కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు పేర్కొంటూ సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు దీర్ఘకాలికంగా పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం అమలు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగరంలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి పనిభారం తగ్గించాలని అన్నారు. పర్మనెంట్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కార్మికులందరికీ పక్కా ఇల్లు మంజూరు చేయాలని కోరారు. పై సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి శాసనసభ్యుల ద్వారా ఈ సందర్భంగా విన్నవించుకున్నారు.

## విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం




**విజయవాడ పశ్చిమ జూన్ 22:(వార్తా ప్రభ ప్రతినిధి)**విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులు గొర్తి శ్రీనివాస చక్రవర్తి ఆధ్వర్యంలో విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం (రిజి. నెం. 20/51) నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం ఆదివారం సాయంత్రం చిట్టినగర్‌లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జవ్వాది కూర్మాచారి , ధనాలకోట వాసు , కర్రీ వేణుమాధవ్ , కడారు వెంకటేశ్వరరావు , పట్నాల హరిబాబు , చల్లపల్లి మోహన్ రావు , లక్కోజ్ బ్రహ్మం , శివప్రసాద్ చారి , ధనాలకోట శోభన్ బాబు , రీసు పురుషోత్తమా చారి , ఎదురవాడ వీరబ్రహ్మం , చిప్పాడ చందు , పెదప్రోలు బాలసుబ్రహ్మణ్యం , పాల్గొన్నారు.నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేసి, విశ్వబ్రాహ్మణుల సంక్షేమం, ఐక్యత, వృత్తి నైపుణ్యాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## మాతృమూర్తి ఘన స్ఫూర్తి



ప్రశాంతతకు నిలయము
పూలలాంటి అమ్మ ఒడి
పరికింపగ ఆలయము
మాతృమూర్తి గర్భ గుడి
నవ మాసాలు మోసిన
కనుపాపలా చూసిన
అమ్మ కదా దీపిక
త్యాగానికి ప్రతీక
ఇంటిలో తొలి గురువు
మేలు చేసే తరువు
దేవునికి ఆనవాలు
అమ్మ ఉంటే మేలు
చేస్తుందోయ్! సేవలు
చూపిస్తుందోయ్! ప్రేమలు
సాటిలేని మేటి జనని
అమ్మ ఉన్న దీవెనలు
నెరవేర్చును బాధ్యత
అమ్మ ఉంటే ధన్యత
ఇల భూతల స్వర్గమే
సదనానికే నవ్యత
కుటుంబమే లోకము
అదే అమ్మ నాకము
సమానంగా చూచును
ఉండదోయి స్వార్థము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# పల్స్ పోలియోను విజయవంతం చేయాలి-జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.

**మచిలీపట్నం జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లాలో ఈనెల 28 న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి అని జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ అన్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ అధ్యక్షతన పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నవీన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. యుగంధర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కె. ప్రేమ్ చంద్ వివిధ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందించేలా పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలియో రహిత సమాజం సాధించడంలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమని తెలిపారు. జిల్లాలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలియో బూత్‌ల ఏర్పాటు, వ్యాక్సిన్ నిల్వ రవాణా, మైక్రో ప్లానింగ్, ఇంటింటి సర్వేలు, వలస కుటుంబాల గుర్తింపు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి అధిక ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. యుగంధర్ మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో




విజయవంతంగా నిర్వహించేందుకు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది ఇతర ఆరోగ్య సిబ్బందితో సమన్వయంగా విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారికి పోలియో చుక్కలు అందేలా మైక్రో ప్లానింగ్ రూపొందించి, బూత్‌ల ఏర్పాటు, వ్యాక్సిన్ సరఫరా, కోల్డ్ చైన్ నిర్వహణ, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వలస కుటుంబాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి అధిక ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల ద్వారా పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం మిగిలిపోయిన పిల్లలను గుర్తించి ఇంటింటి సందర్శనల ద్వారా వారికి కూడా పోలియో చుక్కలు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఆరోగ్య శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కె. ప్రేమ్ చంద్ మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, వ్యాక్సిన్ కోల్డ్ చైన్ నిర్వహణ, బూత్ వారీగా లక్ష్యాల నిర్ధారణ కార్యక్రమం అనంతరం మిగిలిన పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయడానికి ప్రత్యేక బృందాలు పనిచేస్తాయని వివరించారు.ఈ కార్యక్రమ విజయవంతానికి విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, మున్సిపల్ శాఖ, రవాణా శాఖ, సమాచార ప్రజా సంబంధాల శాఖ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)తో పాటు అన్ని అనుబంధ శాఖలు సంపూర్ణ సహకారం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. జిల్లాలోని ప్రతి తల్లిదండ్రులు తమ 5 సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## 24న ఇంటర్వ్యూలకు హాజరుకండి



**చేజర్ల జూన్ 22 (వార్తాప్రభ)** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆత్మకూరు పరిధిలో మే నెల 7వ తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్ కి సంబంధించిన ఇంటర్వ్యూలను జూన్ 24వ తేదీన ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం నందు నిర్వహించడం జరుగుతుందని ఆత్మకూరు ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ పి సునీలత తెలిపారు. ఈ సందర్భంగా ఆయా కేటగిరీలకు అప్లై చేసిన అభ్యర్థులందరూ కాల్ లెటర్లు మరియు ఒరిజినల్ సర్టిఫికెట్లు అన్నీ కూడా తీసుకొని 24వ తేదీన ఉదయం9 గంటలకు ఆర్డీవో కార్యాలయము ఆత్మకూరులో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలియజేశారు.

## ఎస్ఐఆర్ సమస్యలపై ఎలక్షన్ కమిషన్ కు వినతి పత్రం


### వినతి పత్రం అందజేసిన ముస్లిం మైనార్టీ నేతలు



**ఇబ్రహీంపట్నం, జూన్ 22(వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్రవ్యాప్తంగా ,దేశవ్యాప్తంగా ప్రస్తుతం సాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ముస్లిం సమాజంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని, గతంలో ఎన్నార్సీ సమయంలో వచ్చినటువంటి భయాందోళనలే ఇప్పుడు మళ్లీ కనిపిస్తున్నాయని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఫారూఖ్ షుబ్లీ,రాష్ట్ర అహ్లె సున్నత్ జమాత్ కన్వీనర్ సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా తెలిపారు. సోమవారం ఎలక్షన్ కమిషనర్ (ఈసీ) ను కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వారు అందజేశారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో సెక్యులర్ భావాలు కలిగిన ప్రాంతీయ పార్టీలు ఉన్నాయని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ ముస్లింలకు అన్యాయం జరగదని తాము 100 శాతం నమ్ముతున్నామని స్పష్టం చేశారు. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియలో కొన్ని ప్రాక్టికల్ సమస్యలు ఉన్నాయని, వాటిని ఈసీ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. బీహార్, గుజరాత్ కేరళ వంటి ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ నివసిస్తున్న వారి ఓట్లు గల్లంతయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు ముస్లిం సమాజంలోని నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని, ఓట్లు తొలగిపోతాయని, పథకాలు రావంటూ భయానకమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఎస్ఐఆర్ పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా జరిగితే స్థానికులకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందుతాయని, డబుల్ బెనిఫిట్స్ పొందుతున్న వారికి అడ్డుకట్ట పడుతుందని తెలిపారు.మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 65 నియోజకవర్గాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి ఫామ్-6, ఫామ్-8 నమోదుపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నెల రోజుల సమయం ఏమాత్రం సరిపోదని, అందువల్ల ఎస్ఐఆర్ గడువును పొడిగించాలని ఎన్నికల కమిషనర్‌ను కోరారు.ఆన్‌లైన్ ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియ చేసేటప్పుడు సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వివరించారు.దీనిపై ఎన్నికల కమిషనర్ సానుకూలంగా స్పందించారని, ముస్లిం, క్రిస్టియన్, హిందూ అనే భేదం తమకు లేదని, అందరికీ న్యాయం జరిగేలా సమగ్ర విచారణ జరిపి మంచి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా హుస్సేన్, జమీయత్ అహలె హదీస్ అధ్యక్షులు నసీర్ అహ్మద్ ఉన్నారు. ప్రభుత్వ ఖాజీ హాఫిజ్ అబ్దుల్ సమద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి:

### మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు



**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47, 50, 52వ డివిజన్లలో సోమవారం నాడు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా ప్రాంతాలలోని ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ మరియు సర్వే ప్రక్రియపై వారికి అవగాహన కల్పించారు.ఈ పర్యటనలో భాగంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును భద్రపరుచుకోవడానికి ఓటర్ల జాబితా సవరణ మరియు సర్వే ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫామ్‌కు సంబంధించిన అన్ని రకాల అవసరమైన ధృవీకరణ పత్రాలను, అలాగే పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను ముందుగానే సిద్ధం చేసి ఉంచుకోవాలని ఆయన కోరారు. బూత్ లెవెల్ ఆఫీసర్ ఇంటికి వచ్చినప్పుడు ఎన్యూమరేషన్ ఫామ్‌ను పూర్తిగా భర్తీ చేసి, దానికి అవసరమైన పత్రాలను, ఫోటోలను జతపరిచి వారికి అందజేయాలని ఓటర్లకు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఇదే సందర్భంలో వైఎస్సార్సీపీ బూత్ లెవెల్ ఏజెంట్లకు ఆయన దిశానిర్దేశం చేస్తూ కీలక బాధ్యతలను అప్పగించారు. ప్రతి బూత్ పరిధిలో ఏ ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితా నుండి తప్పిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత బి.ఎల్.ఎ లపైనే ఉందన్నారు. స్థానికంగా ఉన్న ప్రతి ఇంటినీ సందర్శించి, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫామ్‌ల భర్తీలో సహాయం చేయాలని, అవసరమైన ధృవీకరణ పత్రాల సేకరణపై వారికి తగిన మార్గదర్శకత్వం వహించాలని ఆదేశించారు. బి.ఎల్.ఓ (బి ఎల్ ఓ)ల సర్వే ప్రక్రియను నిశితంగా గమనిస్తూ, అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించేలా సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా బూత్‌ల బి.ఎల్.ఎ (బి ఎల్ ఏ)లు, పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువగా పాలన.. సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

### ప్రజలనుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు



**మచిలీపట్నం జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రజల నుంచి అందిన వినతులను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.సోమవారం మధ్యాహ్నం మంత్రి మచిలీపట్నం నగరంలోని బృందావన్ థియేటర్ పక్కన ఉన్న తన క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక -- ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారులు చెప్పిన సమస్యలను ఓపికగా ఆలకించిన మంత్రి వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి వారం గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ, సంక్షేమం, పింఛన్లు, గృహ స్థలాలు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు చేపడుతున్నామని చెప్పారు.మచిలీపట్నం నియోజకవర్గంలో ఈ రోజు నిర్వహించిన ప్రజా దర్బార్‌లో 36 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. గత వారం అందిన 24 అర్జీలలో స్థానిక పరిధిలో ఉన్న ఎక్కువ శాతం సమస్యలను పరిష్కరించామని చెప్పారు.ఇప్పటి వరకు మచిలీపట్నం నియోజకవర్గంలో మొత్తం 423 అర్జీలు అందగా, వాటిలో 329 సమస్యలను పరిష్కరించినట్లు మంత్రి వెల్లడించారు. గృహ స్థలాలు, పింఛన్లు వంటి అంశాలకు సంబంధించిన కొన్ని అర్జీలు విధివిధానాల ప్రకారం భవిష్యత్తులో పరిష్కరించబడతాయని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి పార్టీ కార్యాలయంలో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. పింఛన్ల పంపిణీ, రేషన్ సేవలు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాల అమలుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**అర్జీల వివరాలు:**మచిలీపట్నం 17వ వార్డు, చెమ్మనగిరిపేట నివాసి, టి. సుధాకర్, ఆస్తి పన్నుకు సంబంధించి వినతిపత్రం సమర్పించారు.తన ఇంటిలో మూడు గదులు నివాస అవసరాలకు, ఒక గది మాత్రమే దుకాణంగా వినియోగిస్తున్నప్పటికీ, మున్సిపల్ ఆస్తి పన్ను రికార్డుల్లో మూడు గదులు దుకాణాలుగా, ఒక గది నివాసంగా నమోదు చేయబడినట్లు పేర్కొన్నారు. దీనివల్ల అధిక ఆస్తి పన్ను విధించబడుతోందని తెలిపారు. అందువల్ల సంబంధిత అధికారులు స్థల పరిశీలన నిర్వహించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించి, అవసరమైతే ఆస్తి పన్ను రికార్డులను సవరించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిని కోరారు.6వ డివిజన్ పరిధిలోని ఎన్జీవో కాలనీలో పలుచోట్ల వీధి విద్యుత్ దీపాలు సరిగా పనిచేయడం లేదని, వర్షాకాలంలో తగిన వెలుతురు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుపుతూ, పనిచేయని విద్యుత్ దీపాలను మరమ్మతులు చేయించి, అవసరమైన చోట్ల నిర్వహణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఆరవ డివిజన్ పార్టీ ఇంచార్జ్ ఐ దిలీప్ కుమార్ అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నియోజకవర్గ ప్రత్యేక అధికారి మార్కెటింగ్ ఏడి నిత్యానంద్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), రాష్ట్ర మైనారిటీ డైరెక్టర్ హసీం బేగ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు సుబ్రహ్మణ్యం, పిప్పళ్ల వెంకట కాంతారావు, అక్కుమహంతి రాజా, మధు, తలారి సోమశేఖర్, కే సుశీల తదితర నాయకులు పాల్గొన్నారు.

## సూరారం మల్లారెడ్డి ఆసుపత్రి వద్ద నిరుపేదలకు అండగా లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్

### సేవారంగంలో సరికొత్త మైలురాయి.. నిర్వాహకులకు లబ్ధిదారుల ఆశీస్సులు




**సూరారం, జూన్, 22 (వార్తాప్రభ)** : నిరుపేదల ఆకలి తీర్చడమే పరమావధిగా పెట్టుకుని, సమాజ సేవలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సంస్థ సరికొత్త చరిత్ర సృష్టించింది. స్థానిక సూరారంలోని నారాయణ మల్లారెడ్డి వైద్యశాల (హాస్పిటల్) కు వచ్చే రోగులు, వారి సహాయకులు మరియు నిరుపేదలకు నిరంతరాయంగా అందిస్తున్న ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం విజయవంతంగా రెండు వేల రోజులు పూర్తి చేసుకుని, సోమవారం నాడు 2001వ రోజు లోకి అడుగుపెట్టింది. ఏ ఒక్క రోజు కూడా విరామం లేకుండా ఇన్నేళ్ల పాటు ఈ సేవా యజ్ఞాన్ని కొనసాగించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సంస్థకు చెందిన సేవా తత్పరులైన సభ్యుల ఉమ్మడి ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఉదయం ఎనిమిది గంటలకల్లా మల్లారెడ్డి ఆసుపత్రి ప్రాంగణానికి చేరుకుని, చికిత్స కోసం వచ్చే పేదలకు ఎంతో నాణ్యమైన, వేడివేడి అల్పాహారాన్ని (టిఫిన్‌ను) స్వహస్తాలతో వడ్డిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి రూపాయి ఖర్చు లేకుండా వైద్యం కోసం వచ్చే నిరుపేదలకు, ఉదయమే లభిస్తున్న ఈ ఉచిత అల్పాహారం ఎంతో ఊరటను ఇస్తోంది. ఈ సేవా కార్యక్రమం విజయవంతంగా రెండు వేల రోజులు దాటి 2001వ రోజులోకి ప్రవేశించిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని, ఇందుకు అహర్నిశలు కృషి చేసిన క్లబ్ సభ్యులందరికీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. నిరుపేదల ఆకలిని గుర్తిస్తూ నిరంతరం సేవ చేస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సంస్థ భవిష్యత్తులో దినదినాభివృద్ధి చెందాలని, మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతిరోజూ ఇక్కడ అల్పాహారం పొందుతున్న వందలాది మంది పేద ప్రజలు, వృద్ధులు మరియు రోగుల సహాయకులు ఈ క్లబ్ అధ్యక్షులకు, కార్యదర్శులకు మరియు సభ్యులకు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, వారిని చల్లగా దీవించారు.

## మాజీమంత్రి దేవినేని నెహ్రూ జయంతి సందర్భంగా ఘన నివాళులు నివాళులర్పించిన తన్నీరు నాగేశ్వరరావు



**జగ్గయ్యపేట జూన్ 22 (వార్తప్రభ)**మాజీమంత్రి దేవినేని నెహ్రూ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేవినేని నెహ్రూ ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప ప్రజానాయకుడని అన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసి ప్రజలకు విశేష సేవలు అందించారని పేర్కొన్నారు.తూర్పు నియోజకవర్గంలోని కొండ ప్రాంతాలు, కృష్ణలంక కరకట్ట ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు, నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టి విజయవాడ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఉమ్మడి కృష్ణా జిల్లాలో దేవినేని నెహ్రూ అభివృద్ధి, ఆయనతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరూ నెహ్రూ నాయకత్వం, ప్రజాసేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకుంటారు.అలాగే ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ తండ్రి దేవినేని నెహ్రూ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. వారి తనయుడు కృష్ణలంక కరకట్ట ప్రాంత ప్రజలను వరద ముప్పు నుంచి రక్షించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు శాశ్వత పరిష్కారాలు అందించారని తెలిపారు.దేవినేని నెహ్రూ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బుడిద నరసింహారావు, రాష్ట్ర చేనేత అధికార ప్రతినిధి పెంటి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యామల్, జిల్లా చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి వీరాంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, పట్టణ ముస్లిం మైనార్టీ మున్సిపాలిటీ కార్మిక విభాగాల అధ్యక్షులు సయ్యద్ అలీ, అన్నే పాక మురళి, ఉసా సురేష్, మంగోల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లం కిరణ్, పట్టణ 2, 31, 17, వార్డుల అధ్యక్షులు షేక్ బాబు, మన్నే అప్పారావు, షేక్ ఖాదర్, దారెల్లి రాజు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొని దేవినేని నెహ్రూ కి ఘన నివాళులర్పించారు.

## నేడు ఇబ్రహీంపట్నంలో ఉచిత వైద్య శిబిరం

### ప్రెస్ క్లబ్ 6వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం

### ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హాఫీజ్ ఖాద్రీ



**ఇబ్రహీంపట్నం, జూన్ 22(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ 6వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీకర హాస్పిటల్స్ విజయవాడ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హాఫీజ్ ఖాద్రీ, కార్యదర్శి బి.డేవిడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక స్వర్ణ కన్వెన్షన్ లో ఈరోజు జరిగే ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, విశిష్ట అతిథిగా మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ హాజరై ప్రారంభిస్తారని చెప్పారు. వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు గుండె, కిడ్నీ, ఎముకలు, కీళ్లు, ఊపిరితిత్తులు, కంటి పరీక్షలు చేస్తారని, అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. కొండపల్లి పట్టణ, ఇబ్రహీంపట్నం మండల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఛీటింగ్ కేసులో విచారణకు హాజరు

### - డెస్టినీ కన్సల్టెన్సీ డైరెక్టర్లకు పోలీసుల నోటీసులు?

**ఇబ్రహీంపట్నం, జూన్ 22(వార్తా ప్రభ ప్రతినిధి):** యూకేలో ఉద్యోగాలిప్పిస్తామని రూ.కోట్లు వసూలు చేసి నిరుద్యోగులకు కుచ్చుటోపీ పెట్టిన కేసులో డెస్టినీ కన్సల్టెన్సీ జాగర్లమూడి మధుకర్ తండ్రి మోహన రావు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు సోమవారం విచారణ నిమిత్తం హాజరయ్యారు. పశ్చిమ ఇబ్రహీంపట్నానికి చెందిన బాధితుడు ఎం.శివక్రాంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు డెస్టినీ కన్సల్టెన్సీ జాగర్లమూడి మధుకర్, ఆయన సతీమణి, ప్రముఖ యూ ట్యూబర్, మన శంకర వరప్రసాద్ చిత్రం నటి రమా నందన అలియాస్ నందు, మధుకర్ తండ్రి మోహన రావులపై ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. లండన్ లో ఉన్న మధుకర్, భార్య రామానందలకు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. మధుకర్ తండ్రి మోహన రావు ను విచారణకు హాజరు కావాల్సిందిగా పోలీసులు నోటీసులు అందించారు. దీంతో ఆయన న్యాయవాదులతో కలిసి విచారణకు హాజరయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మీడియా పోలీస్ స్టేషన్ కు చేరుకోగా నిందితుల తరపు న్యాయవాదులు వాగ్వాదానికి దిగారు. విచారణ అనంతరం మోహన రావును చాకచక్యంగా కారు ఎక్కించి పంపేశారు. కాగా డెస్టినీ కన్సల్టెన్సీ డైరెక్టర్లుగా ఉన్న మధుకర్ తల్లి జాగర్లమూడి ఝాన్సీ లక్ష్మి, రామానందన తల్లి అన్నే సుధావాణిలకు కూడా పోలీసులు నోటీసులు అందించినట్లు సమాచారం. వీరి పాత్రపై కూడా విచారించే అవకాశం ఉంది.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి అందజేత .




**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను ఎన్డీఏ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర బీసీ నాయకులు గుర్రం కొండ, జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్,మాజీ కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, మహ్మద్ అబ్దుల్ ఖాదర్, 38 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు సురభి బాలుతో కలిసి బాధితుని కుటుంబానికి ఎల్ ఓ సీ అందజేశారు .. 38 వ డివిజన్ , రామ మందిరం ప్రాంతానికి చెందిన ఈటె రాహుల్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.. బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 9 లక్షల 75 వేల ఎల్ ఓ సీ ను బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేయడంతో బాధితుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా కు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నేతలు బాదర్ల శివ, షేక్ కరిముల్లా సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

# నేడు పద్మ పురస్కారాలు అందుకోనున్న ప్రముఖ నటులు

## రాజేంద్రప్రసాద్, మురళీమోహన్





**విజయవాడ(పి.ఐ.బి.), జూన్ 22 (వార్తాప్రభ) :** 2026 సంవత్సరానికి సంబంధించిన పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం జూన్ 23, 2026 న రాష్ట్రపతి భవన్‌లో జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇద్దరు ప్రముఖ తెలుగు సినిమా నటులు డాక్టర్ గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్, మాగంటి మురళీ మోహన్.. ప్రతిష్టాత్మక పద్మ అవార్డులను స్వీకరించనున్నారు. వీరిద్దరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కళల విభాగంలో పద్మ శ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు.

**వీరిద్దరికి సంబంధించిన మరింత సమాచారం..**

**డాక్టర్ గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ :** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో హాస్యానికి సరికొత్త అర్థాన్ని ఇస్తూ, దశాబ్దాలుగా ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నటుడు డాక్టర్ గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్. సామాన్య ప్రజల పెదవులపై చిరునవ్వులు చిందించడమే ధ్యేయంగా సాగిన ఆయన ప్రస్థానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం. ఆయన 1955 ఏప్రిల్ 15న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా, పటమట లంకలో ఒక నిబద్ధత కలిగిన పాఠశాల ఉపాధ్యాయుని వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. మానవీయ విలువలు, క్రమశిక్షణ గల వాతావరణంలో పెరిగిన ఆయన, సెరామిక్ ఇంజనీరింగ్‌లో ప్రథమ శ్రేణిలో డిగ్రీ పూర్తి చేశారు. ఇంజనీర్‌గా స్థిరమైన ఉద్యోగం చేసే అవకాశం ఉన్నప్పటికీ, తన మనసుకు నచ్చిన కళారంగాన్ని ఎంచుకుని చెన్నై ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరారు. అక్కడ నటన, మైమ్ (మూకాభినయం) లలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 'గోల్డ్ మెడల్' సాధించారు. కేవలం గ్లామర్ కోసం కాకుండా, నిత్య జీవితంలో ఒత్తిడిని ఎదుర్కొనే సామాన్య ప్రజలకు థియేటర్‌లో పూర్తి వినోదాన్ని అందించి, వారు పెట్టే ప్రతి పైసాకు న్యాయం చేయాలనే సంకల్పంతో ఆయన మొదటి నుంచే హాస్య పాత్రల వైపు అడుగులు వేశారు. 1977లో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన రాజేంద్ర ప్రసాద్ గారు, నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన తన సినీ ప్రస్థానంలో ఆరు భాషల్లో 286కు పైగా చిత్రాలలో నటించి మెప్పించారు. అంతర్జాతీయ సినిమాల్లోనూ నటించి తన ప్రతిభను చాటారు. కుటుంబ కథా చిత్రాలు, సామాజిక సందేశాత్మక సినిమాలు, అద్భుతమైన హాస్యభరిత పాత్రలతో ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందారు. నటనతో పాటు మైమ్, మిమిక్రీ, హార్మోనియం మరియు సితార్ వాయించడం వంటి కళలలో ఆయన దిట్ట. అంతేకాకుండా, ఎన్నో సూపర్ హిట్ పాటలకు నేపథ్య గానం చేయడంతో పాటు సంగీత దర్శకత్వం కూడా వహించారు. పరిమిత బడ్జెట్ చిత్రాలు కూడా సమాజంపై ఎంతటి బలమైన ముద్ర వేయగలవో ఆయన నిరూపించారు. ఆయన ప్రతిభకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి 8 నంది అవార్డులు, ఒక జాతీయ పురస్కారం, కెనడా అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ప్రశంసలు దక్కాయి. ప్రముఖ కవి డాక్టర్ సి. నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక "నట కిరీటి" బిరుదును అందుకున్నారు. కేవలం 43 సంవత్సరాల పిన్న వయసులోనే ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి "కళాప్రపూర్ణ" గౌరవ డాక్టరేట్‌ను అందుకున్న అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించారు. అమెరికా, బ్రిటన్, ఆసియా, యూరప్ వంటి ప్రపంచ దేశాలలో భారతీయ సినిమాకు ప్రాతినిధ్యం వహించడమే కాకుండా, ఎంతో మంది యువ ప్రతిభావంతులకు మార్గదర్శిగా నిలిచారు. 2015లో భారీ మెజారిటీతో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) అధ్యక్షుడిగా ఎన్నికై పరిశ్రమకు సేవలందించారు. సినిమా రంగంలో ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకపోయినప్పటికీ, కేవలం స్వయంకృషి, క్రమశిక్షణతో అగ్రస్థానానికి ఎదిగిన రాజేంద్ర ప్రసాద్, తన మధ్యతరగతి మూలాలను ఎన్నడూ మరువలేదు. సమాజం పట్ల బాధ్యతతో ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలను గుప్తంగా నిర్వహిస్తున్నారు. పేద పిల్లల పాఠశాల ఫీజులు చెల్లించడం, అనాథ శరణాలయాలకు నిత్యావసర వస్తువులు అందించడం, లయన్స్ మరియు రోటరీ క్లబ్‌ల ద్వారా సేవలు చేయడం, మదర్ థెరిసా సేవా సంస్థలకు మద్దతు ఇవ్వడం వంటి పనులతో తన ఉదారతను చాటుకుంటున్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం యోగాను ప్రోత్సహించడం, ఆడపిల్లల రక్షణ, మహిళా సాధికారత కోసం నిరంతర కృషి చేస్తున్నారు. తిరుమల యాత్రికుల కోసం ఆయన "రాజేంద్ర ప్రసాదం" పేరుతో ఒక అతిథి గృహాన్ని విరాళంగా ఇచ్చారు. తన "నట కళా వేదిక" ద్వారా తెలుగు పద్య నాటకాలను ప్రోత్సహిస్తూ, రంగస్థల కళాకారులను ఆదుకుంటున్నారు. అంతేకాకుండా, వరదలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులకు ఎల్లప్పుడూ తక్షణ సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరినీ తన నటనతో అలరిస్తూ, నిత్య జీవిత ఒత్తిడిని దూరం చేస్తున్న అరుదైన నటుడు రాజేంద్ర ప్రసాద్ గారు. నేటి ఆధునిక, బిజీ లైఫ్‌లోనూ ఆయన సినిమా క్లిప్స్ ప్రేక్షకుల ముఖాల్లో ప్రశాంతమైన చిరునవ్వును, ఆనందాన్ని నింపుతూనే ఉన్నాయి.

**మాగంటి మురళీ మోహన్ :** మాగంటి మురళీ మోహన్ అనేక రంగాలలో తనదైన ముద్ర వేసిన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రస్తుతం 85 సంవత్సరాల వయస్సులోనూ ఆయన ఎంతో చురుగ్గా సాగుతున్నారు. ఆయన 1940 జూన్ 24న ఆంధ్రప్రదేశ్‌లోని గుంటుపల్లిలో జన్మించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొని, దేశం కోసం తమ కుటుంబ ఆస్తులను సైతం త్యాగం చేసిన దేశభక్తుల కుటుంబం నుంచి మురళీ మోహన్ వచ్చారు. ఏలూరులోని ప్రసిద్ధ సర్ సి.ఆర్.ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి అయిన ఆయన, వ్యాపారంపై ఉన్న మక్కువతో తన చదువును మధ్యలోనే నిలిపివేశారు. రంగస్థలం కూడా ఆయనకున్న మరొక పెద్ద వ్యాపకం. 1973లో చలనచిత్ర పరిశ్రమలోకి ప్రవేశించిన మురళీ మోహన్ ఇటీవల తన సినీ జీవితంలో స్వర్ణోత్సవాన్ని పూర్తి చేసుకున్నారు. ఆయన ఎన్నో గౌరవ పురస్కారాలను అందుకోవడమే కాకుండా 350కి పైగా చిత్రాలలో ప్రధాన పాత్రలలో నటించారు. ఆయన 'జయభేరి ఆర్ట్ ప్రొడక్షన్స్' సంస్థను స్థాపించి తెలుగు, కన్నడ భాషల్లో 25 చిత్రాలను నిర్మించారు. ఆయన అందుకున్న పురస్కారాలలో ఉత్తమ నటుడిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన ప్రతిష్టాత్మక నంది అవార్డు కూడా ఉంది. ఆయన నిర్మించిన చిత్రాలలో ఆరు సినిమాలు ఉత్తమ చిత్రంగా నంది అవార్డుతో సహా పలు అవార్డులను గెలుచుకున్నాయి. జయభేరి బ్యానర్‌లో వచ్చిన సినిమాలు ఆయన అభిరుచిని, విలువలతో కూడిన స్వచ్ఛమైన సినిమా కథలపై ఆయనకున్న నిబద్ధతను ప్రతిబింబిస్తాయి. మురళీ మోహన్ నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సభ్యుడిగా, ఏపీ స్టేట్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కూడా సేవలందించారు. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ లో 10 సంవత్సరాలకు పైగా ఆయన కీలక బాధ్యతలను నిర్వహించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవాన్ని నిర్వహించడంలో ఆయన చేసిన కృషికి గానూ ఎంతో ప్రశంసలు లభించాయి. రంగాస్థల కళలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నంది అవార్డులను కేటాయించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 2025లో ఆయన "తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కమిటీ" ఛైర్మన్‌గా వ్యవహరించారు. తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ఆయన సినీ పరిశ్రమలోని తన సహచరుల మద్దతుతో సహాయక, నిధుల సేకరణ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎల్లప్పుడూ ముందు వరుసలో నిలిచారు. ఎంతో దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన కలిగిన ఆయన, హైదరాబాద్‌లోని పలు దేవాలయాల సముదాయమైన 'దైవ సన్నిధానం' సంస్థకు కార్యదర్శిగా మరియు అధ్యక్షుడిగా సేవలందించారు. చిత్ర పరిశ్రమలో విజయవంతమైన ప్రస్థానం తర్వాత, మురళీ మోహన్ రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి అడుగుపెట్టి 'జయభేరి ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థను స్థాపించారు, ఇది అతి తక్కువ కాలంలోనే ప్రజల నమ్మకాన్ని చూరగొంది. ఆటోమొబైల్స్ రంగం కూడా కలిపి ఉన్న 'జయభేరి గ్రూప్'కు ఆయన నాయకత్వం వహిస్తున్నారు. ఈ సంస్థలు వేలాది మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి. సమాజానికి తిరిగి ఏదో ఒకటి ఇవ్వాలని ఆయన ఎల్లప్పుడూ నమ్ముతారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు ఆయన 'మురళీ మోహన్ చారిటబుల్ ట్రస్ట్'ను స్థాపించారు. గ్రామీణ ప్రాంతాల్లో పలు వైద్య శిబిరాలను నిర్వహించారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై, పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా మరియు క్యాన్సర్ నివారణపై ఈ శిబిరాల్లో ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ట్రస్ట్ అంధుల పాఠశాలకు మరియు ప్రమాద బాధితులకు కూడా తన మద్దతును అందిస్తోంది. ఆయనకున్న ప్రజాదరణ మరియు సేవా కార్యక్రమాల కారణంగా, 2014లో ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి నియోజకవర్గం నుండి పార్లమెంట్ సభ్యుడిగా (ఎంపీగా) ఎన్నికయ్యారు. 2015లో అత్యంత పవిత్రమైన గోదావరి పుష్కరాల నిర్వహణలో ఆయన పోషించిన పాత్ర ఎంతో ప్రశంసలు అందుకుంది. గొప్ప నిబద్ధతతో పనిచేసిన రాజకీయ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా ఆయన ప్రజల నుండి ఎంతో అభిమానాన్ని చూరగొన్నారు. మురళీ మోహన్ తన చిత్రాలకు గానూ రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థల నుండి పలు గౌరవ పురస్కారాలను గెలుచుకున్నారు. కళారంగంలో మరియు సేవా ఆధారిత కార్యక్రమాలలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా, విజయవాడలోని కేఎల్ విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.

## వర్షాకాలంలో విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడలి - ఎమ్మెల్యే వెనిగండ్ల




**గుడివాడ,జూన్ 22 (వార్తాప్రభ) :** ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభ్యున్నతే లక్ష్యంగా సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని ప్రజావేదికలో ఎమ్మెల్యే రాము పలు ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. తొలుత విద్యుత్, ఆర్అండ్‌బి, ఇరిగేషన్ శాఖల అధికారులతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. గత రెండేళ్లుగా ప్రభుత్వ సహకారం, ప్రజల మద్దతుతో పలు విజయవంతమైన ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు. అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి జరిగేలా అడుగులు వేస్తున్నామన్నారు. ముఖ్యంగా పట్టణంలోని ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం ఎంపీ బాలశౌరి సహకారంతో ఢిల్లీ వేదికగా చేసిన కృషి ఫలిస్తోందని, ఆ ప్రాజెక్టు పూర్తయితే గుడివాడ టౌన్ రూపురేఖలే మారిపోతాయన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ..




**గుడివాడ,జూన్ 22 (వార్తాప్రభ) :** కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యన సోమవారం కార్మిక నగర్ మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో చిన్నారులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్ హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్యాభివృద్ధితోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉందని భారత రత్న డా॥ బి. ఆర్. అంబేద్కర్, భారత మాజీ రాష్ట్రపతి డా॥ అబ్దుల్ కాలం లు అన్నారన్నారు. గత రెండున్నర దశాబ్దాలుగా కారుణ్య ఫౌండేషన్ నిర్వహిస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా॥ నేలపాటి శామ్యూల్, డి.ఆర్.బి. ప్రసాద్, ఫౌండేషన్ కార్యదర్శి లార్సన్ శామ్యూల్, ప్రధానోపాధ్యాయిని నిర్మలా రాణి, ఉపాధ్యాయులు జీవమణి, జయ భారతి, రచన, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకన పాండురంగరావు జ్ఞాపకార్థం జామమొక్కలు పంపిణీ



**పెడన,జూన్ 22 (వార్తాప్రభ) :** పెడన శివారు బందర్ రోడ్ హైవే ఫ్లై ఓవర్ వద్ద గల చంద్రిక కేటరింగ్ ఓనర్ మద్దం శెట్టి శివాజీ మామ ఆకన పాండు రంగారావు గుండె పోటుతో మరణించారు. ఈ సందర్భంగా వారి దశ దిన కర్మ జరిగినది. వారి జ్ఞాపకార్థం వారి ఆడపడుచులు కుటుంబ సభ్యులు ఎవరు చేయని విధంగా కడియం నుంచి 500 జామ మొక్కలు తెచ్చి వారి బంధువులు స్నేహితులకు పంచారు. సహజంగా ఎవరైనా చనిపోతే ప్లాస్టిక్ డబ్బాలు లేదా స్టీలు డబ్బాలు ఇస్తారు. కానీ వారు తరతరాలు గుర్తు ఉండే విధంగా పర్యావరణ పరిరక్షణ కాయలు కాసే మొక్కలు పంపిణీ చేయడం అందరూ హర్షించదగ్గ విషయం. కార్యక్రమానికి వచ్చిన వారు అందరూ వారిని అభినందించారు.

## అలరించిన నాటక ప్రదర్శనలు





**పామర్రు,జూన్ 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ సౌజన్యంతో ఆదివారం రాత్రి పామర్రు మండలం కొమరోలు గ్రామంలో జై శ్రీ నాట్య మండలి వారిచే నాటక ప్రదర్శనలు ప్రేక్షకులను రంజింప చేశాయి. అంతరించిపోతున్న ఈ రోజుల్లో కూడా పౌరాణిక నాటకాలను ప్రేక్షకులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేశారు. ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ గ్రామస్తులందరూ అభినందించారు. వెంకటేశ్వర స్వామి పాత్రలో టంకాల రామకృష్ణ హరిశ్చంద్రుడిగా సిహెచ్ నాగరాజు చంద్రమతిగా కుమారి వీరబాహుడుగా నాంచారయ్య నాయుడు సంగీతం జిల్లా సాంస్కృతి విభాగం అధ్యక్షుడు కొడాలి రాజా తదితరులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు కృష్ణ బాబు, కాట్రగడ్డ రమేష్, ఆంజనేయ స్వామి గుడి ఛైర్మన్ జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియతో దేశంలో ప్రతి ఒక్కరికి సమ న్యాయం

### -బిజెపి నందివాడ మండల అధ్యక్షుడు వాసుపల్లి



**గుడివాడ,జూన్ 22 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశ యావత్తుగా జరుగుతున్న ఈ సర్ ప్రక్రియను ఈ ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలనీ బిజెపి నందివాడ మండల అధ్యక్షుడు వాసుపల్లి రాంప్రసాద్ కోరారు. ప్రతి ఒక్కరు కూడా అప్లికేషన్ తీసుకొని అది ఫిల్ చేసి తిరిగి అధికారులకు ఇస్తే మీ ఓటు కన్ఫర్మ్ అవుతుందన్నారు. దాన్ని అశ్రద్ధగా తీసుకొని మీరు వేరే దానిగా భావిస్తే భవిష్యత్తులో ఓటు ఉండొచ్చు లేకపోవచ్చు అన్నారు. ఇదంతా కూడా దేశ ప్రధాని నరేంద్ర మోడీ శ్రద్ధ తీసుకొని ఇలా జరగడానికి వీలు లేదని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేసి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కావున దయచేసి నందివాడ మండల ప్రజలు తమ తమ బూతు లెవెల్ ఆఫీసర్ను అంటే రెవెన్యూ సిబ్బంది వస్తారు తమ తమ ఓటును కన్ఫర్మ్ చేసుకుని ప్రతి ఒక్కరు కూడా ఈ సర్ ని విజయంతో చేయవలసిందిగా కోరుచున్నాము తమతమ అమూల్యమైన ఓటును కంపల్సరిగా ఉందో లేదో చూసుకోవలసిన బాధ్యత మీదే దయచేసి బిఎల్ఓ2 కి సహకరించండి ! బిఎల్వోలకు సహకరించండి ! ఈ సర్ ద్వారా మీ ఓటును కాపాడే బాధ్యత భారతీయ జనతా పార్టీ తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాను.

## ప్రజల విశ్వాసమే పనితీరుకు ప్రమాణం..

- అర్జీపై స్పందన వేగంగా.. పరిష్కారం సంతృప్తికరంగా ఉండాలి
- పీజీఆర్ఎస్‌ను పరిశీలించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్
- ప్రజా స్నేహపూర్వకంగా కార్యక్రమం నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎస్

**విజయవాడ,జూన్ 22 (వార్తాప్రభ) :** ప్రజల విశ్వాసమే అధికారుల పనితీరుకు అసలైన ప్రమాణమని.. ప్రజా సమస్యల ఈపరిష్కారంలో వేగం, పారదర్శకత, జవాబుదారీతనం.. అన్నింటికి కంటే ముఖ్యంగా నాణ్యత, సంతృప్తికర పరిష్కారం ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి.సాయిప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరుగుతున్న ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సీఎస్ సాయిప్రసాద్.. సీసీఎల్ఏ జి.జయలక్ష్మితో కలిసి సందర్శించారు. కొంత సమయంపాటు ప్రజల అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై లిఖిత పూర్వకంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ప్రజల నుంచి రెవెన్యూ సేవలతో పాటు వివిధ అంశాలకు సంబంధించి స్వీకరిస్తున్న వినతులు, వాటి ఆన్‌లైన్ నమోదు విధానం, సంబంధిత శాఖలకు పంపిణీ, పరిష్కార చర్యలు, అధికారుల మధ్య సమన్వయం, పర్యవేక్షణ తదితర అంశాలను సీఎస్ పరిశీలించారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకం మరింత పెరుగుతుందన్నారు. జిల్లాస్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ ప్రక్రియ, వాటి నమోదు తీరుతెన్నులు, పరిష్కారానికి అనుసరిస్తున్న విధానం తదితరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత చేరువయ్యేలా స్నేహపూర్వక వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వివరించగా సీఎస్ సాయిప్రసాద్ అభినందించారు. మొత్తం



177 అర్జీలు: జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 177 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ 51, పోలీస్ 33, ఎంఏయూడీ 28, పంచాయతీరాజ్ 22, ఏపీఎస్ డబ్ల్యూఆర్ఐఎస్ 6, డిఆర్డిఏ 4, విద్య 4, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 4, ఏపీసిపిడిసిఎల్ 3, గనులు 3, ఏపీఎస్ఆర్టీసీ 2, వైద్య 2 అర్జీలు వచ్చాయి. వ్యవసాయం, బ్యాంకింగ్ సేవలు తదితర విభాగాల నుంచి ఒక్కో అర్జీ వచ్చాయి. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో రాయల్ స్పెషల్ మామిడి ల్యాండ్ లార్డ్ నెక్కలపు శ్రీనివాసరావు (ఎన్ టీవీ ప్రసాద్ )



**విస్సన్నపేట,జూన్ 22 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో రాయల స్పెషల్ మామిడి ఈదురు గాలులను సైతం తట్టుకొని నిలిచే పంట సజీవ రూపంలో నేటికి కూడా రైతన్నకు సిరులు కురిపించే మామిడి వంగడం అని ల్యాండ్ లార్డ్ తిరువూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు (ఎన్ టీవీ ప్రసాద్ మీడియా సమావేశంలో తెలియజేశారు. భారతదేశంలో కొన్ని ప్రాంతాలలో పునాస అని కూడా పిలిచే ఈ పంట సంవత్సరం పొడవున ఫలాలు ఇవ్వటంతో పాటు అధిక గిరాకీ మరియు వేగంగా పెరిగే హైబ్రిడ్ రకమని ఫల సాయం బాగా ఉంటుందని చెప్పారు. తక్కువ పీచుతో గుండ్రంగా తియ్యగా ఆకుపచ్చ ఎరుపు రంగులలో ఉండే ఈ మామిడి పండ్లు పంట నిరంతరం అందుబాటులో ఉంటుంది అన్నారు. ఇంటి కంటైనర్ గార్డెనింగ్ మరియు పండ్ల తోటలలో ఇది ఒక ప్రసిద్ధ ఎంపికని తొక్క పచ్చిగా ఉన్నప్పుడు కూడా తియ్యగా ఉంటుందని పూర్తిగా పండినప్పుడు కాయ ఎరుపు రంగులోకి మారుతుందని ఈ చెట్టు ఉన్న రైతు వేసవి మామిడి కాలం వెలుపల కూడా ఫలాలను పొందవచ్చు అన్నారు. ఈ మామిడి అంటూ వేగవంతంగా పెరుగుతుందని రెండు సంవత్సరాలకే అధిక దిగుబడిని సాధించవచ్చని నీరు నిలవని మట్టి, క్రమం తప్పని నీటిపారుదల మరియు పూర్తి సూర్యరశ్మి అవసరమని తెలియజేశారు.

## ఫ్లైఓవర్ బిడ్జికి మర్మమత్తులు చేయాలని ఆర్‌కె విన్నతి



**గుడివాడ,జూన్ 22 (వార్తాప్రభ) :** విజయవాడ వైపు వెళ్ళే ఫ్లై ఓవర్ బ్రిడ్జి రోడ్ మరమ్మత్తులు చేయాలని సోమవారం స్పందన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహార్ కు బిజెపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్‌కె )అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ గుడివాడ నుండి కంకిపాడు వెళ్ళు మార్గమధ్యంలో ఓవర్ బ్రిడ్జి రోడ్డుమీద గుంతలమయంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతునరన్నారు. ఇటీవల కొంత మంది వాహనదారులు యాక్సిడెంట్లు అయి ఆసుపత్రి పాల్ అయినట్లు తెలిపారు. మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే ఆ రోడ్డుని మరమ్మతులు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకం రాజు, లంక రాంబాబు, సోషల్ మీడియా కన్వీనర్ గోపి, యువ మోర్చా నాయకులు సాయి, తదితరులు, పాల్గొన్నారు.

## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు..



**పెనుగంచిప్రోలు,జూన్ 22 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల శాఖ మొదటి రోజు సోమవారం సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నందం భారతి మరియు చాగర్ల రామారావు జిల్లా సహాధ్యక్షులు మన్నేపల్లి కృష్ణయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి పి లీల , జిల్లా కార్యదర్శి షేక్ ప్రైమర్ ,మండల గౌరవ అధ్యక్షులు పాము నాగేశ్వరావు కార్యదర్శులు బిట్ట వెంకటరమణ , బి వెంకటేశ్వరరావు , జామా మోహన్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా సహాధ్యక్షులు కృష్ణయ్య మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, దీనిపై కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆర్టిఇ యాక్ట్ లోని సెక్షన్ 23.(1)ను సవరించుటకు ప్రయత్నం చేయాలని, ఉద్యోగులకు రావలసిన డిఏ బకాయిల్లో కనీసం రెండింటిని సత్వరమే విడుదల చేయాలని, సరెండర్ లీవ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు.. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు లీలా మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బకాయిలను సత్వరమే విడుదల చేయాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు క్వాలిఫైయింగ్ మార్కులను తగ్గించాలని, క్యాటగిరీస్ వైరుగా కాకుండా అందరికీ ఒకటే కట్ ఆఫ్ మార్కును నిర్ధారించాలని, అనేక సంవత్సరాలుగా పేరుకుపోయిన డి ఏ ఏరియాలో బిల్ చేసుకోవడానికి సి ఎఫ్ ఎం ఎస్ సైట్ లో అవకాశం కల్పించేలాగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఆకులమన్నాడు పిఏసిఎస్ లో నూరు శాతం రికవరీ



**పెడన,జూన్ 22 (వార్తాప్రభ) :** గూడూరు మండలం ఆకులమన్నాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మెంబర్ లెవెల్ లోన్స్ కలెక్షన్ లో 100శాతం రికవరీ సాధించినందున పెడన బ్రాంచ్ నందు పి ఎ సి ఎస్ ఛైర్మన్ ఎజ్జు శివాజీ ని కార్యనిర్వహణాధికారి పెన్నేరు రామకృష్ణ సిబ్బందిని పెడన బ్రాంచ్ చీఫ్ మేనేజర్ లావణ్య సూపర్వైజర్ తంగిరాల ప్రవీణ్ కుమార్ అభినందించి 100 శాతం రికవరీ పత్రం అందజేయడం జరిగింది

# ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా రెడ్‌క్రాస్ సేవలు

● దాతలతో కలిసి పీ4 కింద తోపుడు బండ్ల పంపిణీ

● లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ, జూన్ 22 (వార్తాప్రభ) :** పేదల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని.. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ.. దాతలతో కలిసి సమకూర్చిన 20 తోపుడుబండ్లను సోమవారం కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ లక్ష్మీశ లబ్ధిదారులకు అందజేశారు. డా. మాధవ్, డా. అపర్ణ, డా. సృజనల కుటుంబం పది బండ్లను సమకూర్చగా జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ డా. జి.సమరం మరో పది బండ్లను సమకూర్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పేదలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పీ--4 కార్యక్రమం కింద తోపుడు బండ్లను సమకూర్చడం ఆనందంగా ఉందని.. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వం ధ్యేయమని.. ఈ బృహత్తర కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. స్వయం ఉపాధి అనేది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను అందిస్తుందని పేర్కొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాల ద్వారా అవసరమైన వారికి నిరంతరం అండగా నిలుస్తోందని కలెక్టర్ ప్రశంసించారు. పీ--4 కార్యక్రమం ద్వారా అందించిన తోపుడు బండ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. స్వయం ఉపాధి ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలకు కొత్త ఆశలు, అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ డా. వెలగా జోషి, సెక్రటరీ ఇ.చిట్టిబాబు, సభ్యులు బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో కాకినాడ సిటీ

● రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ● శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ,జూన్ 22 (వార్తాప్రభ) :** రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనతో కాకినాడ సిటీ నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తుందని, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో, మౌలిక సదుపాయాల విస్తరణకు నిదర్శనంగా మారుతోందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో కాకినాడ నియోజకవర్గం నందు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు, మౌలిక సదుపాయాల కల్పన, విద్యారంగ బలోపేతం, పరిశ్రమల విస్తరణ, పర్యాటకాభివృద్ధి వంటి చర్యలు కాకినాడ ముఖచిత్రాన్ని మార్చే దిశగా సాగుతున్నాయిని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక సూర్య కళామందిరం నందు సోమవారం అదనపు కమిషనర్ కేపీ సుధాకర్ అధ్యక్షతన రాష్ట్రంలో రెండేళ్ల పాలనపై నమ్మకం, అభివృద్ధి, సంక్షేమంపై సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. శాసనమండలి సభ్యులు పేరా బత్తుల రాజశేఖరం, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి చంద్రమౌళి, జనసేన నాయకులు అడబాల సత్యనారాయణ, భాజపా నాయకులు యెనిమిరెడ్డి మాలకొండయ్య, వివిధ శాఖల నుంచి విచ్చేసిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందాయిని, విద్యార్థుల తల్లులకు ఆర్థిక అండగా నిలిచిన తల్లికి వందనం పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరిందని, మహిళల సాధికారతకు చిహ్నంగా నిలిచిన "స్త్రీ శక్తి" పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా మహిళలపై ప్రయాణ భారం గణనీయంగా తగ్గిందని, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం, దీపం-2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు భోజన సదుపాయం, అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు పెట్టుబడి సాయం వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడ్డాయిని, సామాజిక భద్రతకు ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లక్షలాది వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆధారంగా నిలిచాయిని, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం, గీత కార్మికులకు మద్యం దుకాణాల కేటాయింపు, మైనార్టీ మత పెద్దలకు గౌరవ వేతనాలు, చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ వంటి చర్యలు వృత్తి ఆధారిత వర్గాల అభ్యున్నతికి తోడ్పడ్డాయిని,పేదరిక నిర్మూలన ప్రణాళిక (పి4) ద్వారా అత్యంత వెనుకబడిన కుటుంబాలను గుర్తించి ప్రత్యేకంగా ఆదుకునే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, బంగారు కుటుంబాల గుర్తింపు,మార్గదర్శకుల నియామకం,ఆర్థిక సహాయం వంటి చర్యల ద్వారా సమాజంలోని అట్టడుగు వర్గాలను అభివృద్ధి ప్రవాహంలోకి తీసుకురావాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, గృహ నిర్మాణ పథకాల ద్వారా వేలాది నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతోందని, ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు వెచ్చించి ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడం జరుగుతుందని, పారిశ్రామిక అభివృద్ధి కేంద్రంగా కాకినాడను తీర్చిదిద్దడం జరుగుతుందని, ఎపిఐఐసి ఆధ్వర్యంలో పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన, ఎంఎస్ఎంఇ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం, కొత్త పెట్టుబడుల ఆకర్షణ వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, విద్యా రంగ బలోపేతానికి ప్రాధాన్యతనిస్తూ మెగా డీఎస్సీ ద్వారా కొత్త ఉపాధ్యాయుల నియామకం, విద్యార్థులకు ఉచిత విద్యా కిట్లు పంపిణీ చేయడంతో పాటు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పోషకాహారం అందిస్తూ, విద్యా నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి నారాయణరావు, బచ్చు శేఖర్,పలివెల రవి అనంత కుమార్, మల్లిపూడి నాగ దీపిక, తుమ్మల సునీత రమేష్,పంతాడి రాజు, ఎస్ కె. రహీమ్, ఎవిడి మెంటారావు,ఎన్డిఎ కూటమి శ్రేణులు, తెలుగుదేశం,జనసేన, బిజెపి నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పై అభిప్రాయ సేకరణ



**పెడన,జూన్ 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విద్యాశాఖ నందు ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం యొక్క అమలు తీరును నేరుగా విద్యార్థి తల్లిదండ్రులకు ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం వ్యవస్థ ద్వారా అభిప్రాయాన్ని స్వీకరించడం జరుగుతున్నదని కావున పాఠశాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులకు అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకం యొక్క నాణ్యత ఉపయోగాలను గురించి అవగాహన కలిగి ఉండాలని మధ్యాహ్న భోజన పథక కృష్ణాజిల్లా ఏ. డి విద్యాలత అన్నారు. అదేవిధంగా ప్రతిరోజు కచ్చితంగా మెనూ పాటించాలని ప్రధానోపాధ్యాయులు నామినేషన్ ఫీడ్ బ్యాక్ ఫామ్ సబ్మిట్ చేయడం గురించి ప్రతి నెల మరుసటి నెలకి కావలసిన రైస్ ఎగ్ చిక్కి రాగి మరియు బెల్లం కి సంబంధించి ఇండెంట్ ను 5 వ తేదీ లోపు ఆప్ నందు నమోదు చేయడం గురించి వచ్చిన రోజునే రిసీవ్ చేసుకున్న రిసిప్ట్ ను సబ్మిట్ చేయుట గురించి 100శాతం విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని తీసుకునే విధంగా పిల్లల తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజనము యొక్క పోషక విలువలు లాభాల గురించి తెలియజేయాలని అన్నారు. విద్యార్థులకు పంపిణీ చేసిన ఐరన్ ఫోలిక్ ట్యాబ్లెట్లను నమోదు చేయాలి అన్నారు. ప్రతి పాఠశాలలో స్కూల్ న్యూట్రి గార్డెన్లను అభివృద్ధి చేయుటకు వెంటనే ప్రణాళికను సిద్ధం చేసి ఫోటోలు ఆప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఎవరైనా దాతలు శుభ దిన భోజనం ఏర్పాటు చేస్తే ఆ వివరాలు కూడా నమోదు చేయాలన్నారు. పేరెంట్ కమిటీ సభ్యులు సచివాలయ సిబ్బంది విధిగా పర్యవేక్షించాలన్నారు.


# బన్నారావూరి అంకల్ గన్నవరం పిడిఎస్ డిటిగా ఉండి, ప్రమోషన్‌తో అవనిగడ్డ ఎమ్మార్వో గా పదోన్నతిపై వెళ్తున్నా సందర్భంగా రేషన్ డీలర్ల సన్మానం



**హనుమాన్ జంక్షన్,జూన్ 22 (వార్తాప్రభ) :** ప్రజా పంపిణీ వ్యవస్థలో నిజాయితీగా పని చేసి ప్రమోషన్ పొందడం అంటే గొప్ప విషయమే "ప్రజాసేవకు పదోన్నతి. గన్నవరం నియోజకవర్గం... బాపులపాడు, ఉంగుటూరు, గన్నవరం మూడు మండలాలకు పిడిఎస్ డిప్యూటీ తహశీల్దార్‌గా సేవలందించిన బన్నరావూరి అంకాల్ తన నిజాయితీతో పదోన్నతి సాధించారు. ఇటీవల ఆయనకు అవనిగడ్డ ఎమ్మార్వో గా ప్రమోషన్ వచ్చింది. ఈ సందర్భంగా బాపులపాడు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద మూడు మండలాల రేషన్ డీలర్లందరూ కలిసి ఘనంగా సన్మానించారు. అవినీతికి తావు లేకుండా పేదలకు రేషన్ అందించిన అధికారికి ఇది దక్కిన గుర్తింపు అని డీలర్లు కొనియాడారు. ఉంగుటూరు మండలం రేషన్ డీలర్ల అధ్యక్షుడు బొబ్బిలి నవీన్ మాట్లాడుతూ అక్రమాలకు తావు లేకుండా నిజాయితీగా సేవలు చేసిన అంకాలు మంచికి మారు పేరుగా ఈ పదోన్నతి పొందడం చాలా అరుదైన గౌరవం. బాపులపాడు మండలం రేషన డీలర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సకాలంలో ప్రజలకు రేషన్ సరఫరా పంపిణీ విషయంపై ఏప్పుడు మా డీలర్లతో మమేకమై ఉండేవారు అని తెలిపారు. రెండు యూనియన్లుగా ఉన్న రేషన్ డీలర్ల ఒక యూనియన్ గా చేసిన ఘనత బాన్నరావూరి అంకాల్ చెందుతుందని రేషన్ డీలర్ గాంధీ అన్నారు. తర్వాత బాపులపాడు ఎమ్మార్వో మాట్లాడుతూ నేను విసన్నపేట పీడీయస్ డిటిగా చేసినప్పటి నుండి నాకు తెలుసు ఎన్నో కష్టాలు చూసాను భగవంతునికి భక్తునికి అనుసంధానమైనదిగా అభివర్ణించిన బాపులపాడు ఎమ్మార్వో అందరూ ఒక యూనియన్ గా ఉండి కలిసిమెలిసి పోరాటం చేయాలి అన్నారు. బాన్నరావూరి అంకాల్ మాట్లాడుతూ పీడీస్ డిటిగా చేయడం చాలా కష్టంమైన పని ఒక మండలానికి 50 మంది డీలర్ల ఉంటే అందర్నీ సమన్వయం చేసుకొని చేయడం అంటే అది చాలా పెద్ద బాధ్యత నేను ఒక పిడిఎఫ్ డిటిగా ఎప్పుడు చూడ లేదు సోదరులు గానే భావించాను. మూడు మండలం డీలర్లు నాకు సహకరించి సొంత మనిషిలా అందరు డీలర్లు నాకు సహకరించరు మీకు నేను ఏమి చేయలేకపోయాను. నాకు సన్మాన కార్యక్రమం చేసినందుకు మీ అందరికీ నా ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల రేషన్ డీలర్ల అధ్యక్షురాలు యానుముల లలిత, వైస్ ప్రెసిడెంట్ కగ్గా గాంధీ,కార్యదర్శి విజయ జ్యోతి , గౌరవ అధ్యక్షులు శేఖర్ , ఉంగుటూరు ప్రెసిడెంట్ బొబ్బిలి నవీన్ జోజి, రామారావు, పి ఆనందకుమారి, కొలవెంటి చంద్రశేఖర్ మాతంగి కిషోర్, రెడ్డి రఘుబాబు, పల్లెపాముల రత్నం తదితరులు పాల్గొన్నారు.

# కాటమ రాజా క్లబ్ ఆధ్వర్యంలో యాదవ మెరిట్ విద్యార్థులకు అభినందన

●105 మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం,కెరియర్ గైడెన్స్ పుస్తకాలు, ప్రశంసా పత్రాలు అందజేత





**విశాఖపట్నం,జూన్ 22 (వార్తాప్రభ) :** కాటమ రాజా క్లబ్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం శివాజి పాలెం సవేరా ఫంక్షన్ హాల్లో 2026 మార్చి లో జరిగిన 10వ మరియు ఇంటర్ లో మంచి మార్కులతో పాస్ అయినా యాదవ విద్యార్థుల అభినందన కార్యక్రమం జరిగింది. కాటమరాజా క్లబ్ అధ్యక్షులు బొమ్మిడి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డా.పి. శ్యాం ప్రసాద్ మరియు యాదవ ప్రముఖులు కోన జగదేశ్వర రావు ల చేతుల మీద దాదాపు 105 విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు, కెరీర్ గైడెన్స్ పుస్తకాలు మెరిట్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో యాదవ నాయకులు రాజన బంగారు రాజు, బొట్ట రవిచంద్ర, ఎల్.వి. రమణ, కాయిత శ్రీనివాస్, డా. జి ఎస్ ఎన్ మూర్తి, గుంటుబోయిన రవిచంద్ర, కిషోర్ యాదవ్, సంజీవ రావు, బొట్ట సూర్య ప్రకాష్ శ్రీధర్, నమ్మి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌కేజీ విద్యార్థిని యోగీశ్వరి ప్రతిభకు ప్రశంసల వెల్లువ





**ఏలూరు,జూన్ 22 (వార్తాప్రభ) :** ఏలూరులో ఘనంగా నిర్వహించిన 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఎల్‌కేజీ విద్యార్థిని ఆర్. యోగీశ్వరి శ్రీ అనఘ తన అద్భుతమైన యోగాసన ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యపరిచింది. చిన్న వయస్సులోనే యోగాపై అసాధారణ ప్రతిభ కనబరిచి సభకు విచ్చేసిన అతిథులు, ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. యోగీశ్వరి తల్లి మరియు యోగా శిక్షకురాలు శ్రీమతి తాళ్లప్రగడ సాయి ప్రసన్న లక్ష్మి గారి శిక్షణలో యోగా సాధన చేస్తూ ఈ స్థాయికి చేరుకుంది. ఆమె తాత శ్రీ తాళ్లప్రగడ వెంకట కుమార్ గారు, అమ్మమ్మ శ్రీమతి తాళ్లప్రగడ కళ్యాణి గారు అందిస్తున్న ప్రోత్సాహం కూడా ఆమె విజయానికి బలంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. వెట్రి సెల్వి గారు మరియు ఏలూరు ఎమ్మెల్యే శ్రీ బి. రాధాకృష్ణయ్య గారి చేతుల మీదుగా యోగీశ్వరి మొమెంటో అందుకొని ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇంత చిన్న వయస్సులోనే యోగా రంగంలో ప్రతిభ చాటిన యోగీశ్వరిని శ్రీ వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్, నూజివీడు డైరెక్టర్లు శ్రీ శ్రీకాంత్ గారు, శ్రీ బుజ్జిబాబు గారు, శ్రీ మీరావలి గారు, ప్రధానోపాధ్యాయులు కొణతం విజయ్ బాబు యాదవ్ గారు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం హృదయపూర్వకంగా అభినందించారు. "ఎల్‌కేజీ విద్యార్థినిగా ఉన్న యోగీశ్వరి సాధించిన ఈ ఘనత పాఠశాలకు గర్వకారణం. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాము" అని వారు తెలిపారు. శ్రీ వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్, నూజివీడు తరఫున యోగీశ్వరి శ్రీ అనఘకు హృదయపూర్వక అభినందనలు.

# స్టేషన్ పనితీరును సమీక్షించారు..



**నూజివీడు,జూన్ 22 (వార్తాప్రభ) :** ఈ రోజు ఏలూరు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ బి. శ్రీలత మరియు ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కే.వి. నాగ ప్రభు కుమార్ నూజివీడు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి స్టేషన్ పనితీరును సమీక్షించారు. గత ఒక సంవత్సరంగా అదుపులో ఉన్న ఐ.డి. మద్యం (I.D. Liquor) మళ్లీ పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అలాగే, గతంలో ఐ.డి. మద్యం కేసుల్లో నిందితులైన వారందరిపై సెక్షన్ 129 BNSS కింద కేసులు నమోదు చేయాలని, పరారీలో ఉన్న నిందితులను అరెస్ట్ చేయాలని, పునరావాస చర్యలతో పాటు వారి కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వ్యక్తులపై నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేయాలని, ప్రజలు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకుండా కఠిన చర్యలు చేపట్టాలని సూచించినట్లు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎ. మస్తానయ్య తెలిపారు.

# సీజ్ చేసిన ఐదు వాహనాలకు బహిరంగ వేలంపాట


**మైలవరం,జూన్ 22 (వార్తాప్రభ) :** ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ మైలవరం పరిధిలోని వివిధ ఎక్సైజ్ నేరములలో పట్టుబడిన ఐదు (5)వాహనాలకు ఈ నెల అనగా 24 జూన్ 2026 తేదీ బుధవారం బహిరంగ వేలంపాట పెడుతున్నట్లు ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో తెలిపారు. మైలవరం పట్టణంలోని పొందుగల రోడ్ లో ఉన్న ఎక్సైజ్ స్టేషన్, సాంబిరెడ్డి కొబ్బరి తోట నందు ఈ వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు.ఆసక్తి కలిగిన వారు పూర్తి వివరాల కోసం ఎక్సైజ్ స్టేషన్ మైలవరం నందు సంప్రదిం చవల్సిందిగా కోరారు.మైలవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అనధికారికంగా మద్యం విక్రయించ రాదని, అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేయరాదని అలా చేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విస్సన్నపేట లయన్స్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




**విస్సన్నపేట,జూన్ 22 (వార్తాప్రభ) :** స్థానిక కే పి ఆర్ కన్వెన్షన్ హాల్ నందు విస్సన్నపేట లయన్స్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఉత్సవ మహోత్సవ వేడుకలు జరిగాయి. నూతన అధ్యక్షులు డాక్టర్ ఎం శ్రీనివాసరావు, కార్యదర్శి సిజెడబ్ల్యూకే (జాన్ )బాబు, కోశాధికారి జువ్వా అప్పారావు లతోపాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లయన్ ఏ సుధాకర్ రెడ్డి, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ ఎస్వీఎన్ నివృతరావు, డిస్టిక్ క్యాబినెట్ కార్యదర్శి లయన్ ఎం రవీంద్ర, క్యాబినెట్ ట్రెజరర్ జాస్తి వెంకటేశ్వరరావు, ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ లయన్ అడ్వకేట్ కె.వి.ఆర్ ఎన్ ముత్య ప్రసాద్, జీఎస్టీ కోఆర్డినేటర్ టి సుధీర్ పాల్ రెడ్డి, జోన్ చైర్మన్ డాక్టర్ వీర్ల కిరణ్, ప్రోగ్రాం కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ లయన్ ఎన్ టి వెంకటేశ్వరరావు, ఇమీడియట్ ఫాస్ట్ లయన్స్ అధ్యక్షురాలు టి అరుణ్ కుమార్, నరెడ్ల నర్సిరెడ్డి, లయన్ మహేష్, టి వెంకటరెడ్డి, టీ జగన్మోహన్ రెడ్డి డి ఎస్ ఆర్, నందమూరి శ్రీరామచంద్ర వి రాధాకృష్ణ డి సాంబశివరావు డిఎస్ఆర్, లలితా రామకృష్ణ సూరి రాజు, టైటాన్స్ జాన్, అప్పి రెడ్డి,అప్పి రెడ్డి నెక్కలపు సుబ్బారావు, పెరుగు నరసింహారావు, సూరి రాజు, బద్రీనాథ్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమీషనర్ కు నేతాజీ నగర్ వాసులతో కలిసి వినతిపత్రం అందజేసిన "భేరి"



**హైదరాబాద్,జూన్ 22 (వార్తాప్రభ) :** సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన కు నేతాజీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలపై నేతాజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బేరీ రాశీచందర్ యాదవ్ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సోమవారం రోజు వినతి పత్రం అందజేశారు. నల్లగండ్ల చెరువు నుండి 33 ఫీట్ల నాలా నిర్మాణం జరుగుతుందనీ, నేతాజీ నగర్ కాలనీలో పేద మధ్యతరగతి కుటుంబాలు జీవిస్తున్నారనీ తెలిపారు. నేతాజీ నగర్ రెండు రోడ్లు 33 ఫీట్ల నాలా వెడల్పు కార్యక్రమంలో భాగంగా రోడ్లు 33 ఫీట్లు నాలా వెడల్పులు రోడ్లు పోతున్నాయనీ, దాంతో కాలనీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది, కాబట్టి నాలా కొద్దిగా అటు జరుపుకొని నిర్మించాలని కోరారు. మరి కాలనీలో మురుగునీరు నిలబడి వాసన వెదజల్లుతోందనీ, దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు 33 ఫీట్ల నాలాకి ఈ ఔట్లెట్ ఇవ్వాల్సిందిగా కోరుతూ అండర్ గ్రౌండ్ డ్రైనింగ్ వేయాలన్నారు. కాలనీలోని ప్రధానమైన రోడ్డు సిసి రోడ్లు 2వేయాలని దాదాపు 3000 మంది పేద మధ్య తరగతి వాళ్ళు నివసిస్తున్నారు కాబట్టి చిన్నపిల్లలకు వృద్ధులకు పార్కు స్థలము లేదు కాబట్టి పార్కును అభివృద్ధి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ పైన విషయాలపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కమిషనర్ సానుకూలన స్పందిస్తూ త్వరలోనే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్,నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రసాద్, రాజు, గణేష్, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఎన్‌టీఆర్ ట్రస్ట్ కార్యాలయంలో నారా భువనేశ్వరి బర్త్‌డే వేడుకలు

**విజయవాడ, జూన్ 22 (వార్తాప్రభ) :** ఎన్‌టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తన పుట్టినరోజును సోమవారం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల మధ్య జరుపుకున్నారు. హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, వారికి బహుమతులు, చాక్లెట్లు పంచిపెట్టారు. అనంతరం వారితో కలిసి భోజనం చేస్తూ ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే విజయవాడలో కొత్తగా తలసేమియా కేర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆమె మాట్లాడుతూ, "నా పుట్టినరోజును ఈ పిల్లల మధ్య జరుపుకోవడం నాకు ఎంతో సంతృప్తిని ఇచ్చింది. తలసేమియా బాధితుల కోసం ఎన్‌టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత రక్తమార్పిడి, అవసరమైన మందులు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. దేశంలో ఎక్కడున్నా సరే బాధితులకు అండగా నిలుస్తాం," అని భరోసా ఇచ్చారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188